జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024

Happy Birthday AB Sir






సకల జనుల శ్రేయోభిలాషి..

మా హితైషి..

నియంతల దుర్నీతిని నిర్భయంగా ఎదిరించి..

యుద్ధక్షేత్రంలో నిటారుగా నిలబడి

కలబడి ధర్మాన్ని గెలిపించి..

ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన

పోరాటయోద్ధ..

## రిటైర్డ్ డీజీపీ శ్రీ ఏబీ వెంకటేశ్వరరావు గారికి

## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు





**మీ బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్)**

మేనేజింగ్ డైరక్టర్ - మహానాడు మీడియా

జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## పోలవరానికి నిధులు కేటాయించిన కేంద్రానికి కృతజ్ఞతలు

- రాష్టానికి ఇదొక సుదినం...శుభపరిణామం
- 2027 మార్చి నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే లక్ష్యం
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి నిధుల కేటాయించడం సంతోషదాయం
- ఆ రెండు ఇండస్ట్రియల్ పార్కుల ద్వారా లక్ష ఉద్యోగాల కల్పన
- జగన్ లాంటి వ్యక్తి రాజకీయ పార్టీ నడపడం సమాజానికి చేటు
- త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం
- మీడియా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

11లో





# 'ఫ్యాను' రెక్కలు ముక్కలు

- జగన్‌పై ఎంపీ, ఎమ్మెల్సీల తిరుగుబాటు
- వైసీపీలో రాజీనామాల పర్వం
- ఎమ్మెల్సీ, మహిళా అధ్యక్ష పదవికి పోతుల సునీత రాజీనామా
- మండలి చైర్మన్, జగన్‌కు రాజీనామా లేఖ పంపిన సునీత
- నేడు పార్టీ, ఎంపి పదవికి మోపిదేవి రమణ రాజీనామా
- 9న టీడీపీలో చేరికకు ముహూర్తం?
- టీడీపీవైపు సునీత చూపు?
- అదే బాటలో బీద మస్తాన్‌రావు, గొల్ల బాబూరావు, రఘునాధరెడ్డి, నిరంజన్‌రెడ్డి, అయోధ్య, నత్వాని, పిల్లి సుభాష్, ఆర్.కృష్ణయ్య?
- వీరిలో కొందరు బీజేపీ, మరికొందరు జనసేన వైపు?
- జనసేన వైపు పిల్లి సుభాష్, బాలినేని చూపు?
- జగన్ అహంకారమే వలసలకు కారణం
- సజ్జల పెత్తనం భరించలేక మరికొందరి నిష్క్రమణం

(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీ అధినేత జగన్ విదేశాల నుంచి వచ్చిన తర్వాత ఢిల్లీలో పార్టీ దుకాణం బంద్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ మేరకు పార్టీలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 25 రోజుల జగన్ లండన్ పర్యటన ముగించుకుని వచ్చే లోగా ఒక్క ఎంపీ మినహా, మరెవరూ కనిపించకపోవచ్చు. ప్రస్తుత వైసీపీ అంతర్గత రాజకీయ పరిణామాలు దానినే సూచిస్తున్నాయి.

151 స్థానాలతో తిరుగులేని అధికారం సంపాదించి.. ఐదేళ్లు ఏపీని కదలకుండా కంటితో శాసించిన వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై, సొంత పార్టీ ఎంపీ-ఎమ్మెల్సీలు తిరుగుబాటు జెండాకు సిద్ధమవుతుండటం వైసీపీ శిబిరాన్ని కలవరపరు స్తోంది. అందులో తొలి అడుగుగా వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెలీస పోతుల సునీత పార్టీ అధినేత జగన్‌పై రాజీనామా అస్త్రం సంధించారు. ఆమె తన పార్టీ, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసి వైసీపీలో తిరుగుబాటు దారులకు దారి చూపారు.

ఇక గురువారం రాజ్యసభసభ్యుడు, మాజీమంత్రి మోపిదేవి వెంకటరమణ తన పార్టీ-ఎంపీ పదవులకు రాజీనామా చేయనున్నారు. వీరిద్దరూ టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. వీరిలో సునీత రాజకీయ ప్రస్థానం టీడీపీలో ప్రారంభమవగా, మోపిదేవి రాజకీయ జీవితం కాంగ్రెస్‌తో మొదలయింది. మరికొందరు ఎంపిలు కూడా జగన్‌కు ఝలక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

మిగతా.. 2లో



# రివర్స్ టెండర్ విధానం రద్దు

- సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు
- పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణ
- ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణకు ఆమోదం
- స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు
- పట్టాదారు పాసుపుస్తకాలపై కొత్తగా రాజముద్ర
- రాష్ట్ర మంత్రిమండలి సమావేశం నిర్ణయాలు
- తొలి ఈ-కేబినెట్ సమావేశం

అమరావతి,మహానాడు:

రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ.. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ - కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం.

ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ- కేబినెట్ నిర్వహించింది.

ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం.

కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్ లైన్ లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది.

కేబినెట్ నిర్ణయాల అమలు మిగతా.. 2లో



## ఈ-కేబినెట్.. కొత్త అనుభవం

అమరావతి,మహానాడు: కొత్తకొత్తగా నొక్కుతూ.. తీక్ష ణంగా తమ ముందే చూసుకొంటూ.. వింటూ మంత్రు లంతా వినూత్న అనుభవాన్ని ఆస్వాదించారు. తొలి ఈ-కేబినెట్ మీటింగ్ ఆంధ్రాలో పవన్ మాత్రం కన్నార్పకుండా చంద్రబాబును చూసి నేర్చుకొంటున్న బెస్ట్ స్టూడెంట్ లెక్కన కనిపిస్తున్నాడు. పేపర్ లెస్స్ క్యాబినెట్. అందరికీ చేరి వందల పేజీలు ప్రింట్ చేసే అవసరం లేదు. అలా నొక్కుకొంటూ వెళ్లడమే. దేశంలో ఇప్పటికే చాలా రాష్ట్రాలు ఈ-కేబినెట్ ద్వారా సమావేశం అవుతున్నారు.

మన రాష్ట్రంలో కూడా ఇలా సమావేశం అవ్వడం చూడముచ్చటగా వుంది.

## గీత దాటితే వేటు తప్పదు

- కొందరు ఎమ్మెల్యేల వల్ల చెడ్డపేరు
- ఇటుక ఇటుక పేర్చి అధికారంలోకి వచ్చాం
- పార్టీకి నష్టం వస్తే సహించను
- వారిని పిలిచి మాట్లాడతా
- నెలలో నామినేటెడ్ పదవుల శుభవార్త
- క్యాబినెట్ విషయాలు లీక్ చేయవద్దు
- మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు
- క్యాబినెట్ భేటీలో చంద్రబాబు

10లో

## మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం

- సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనం
- తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 ఒక పండుగ రోజు
- సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు సూచించారు. అందుకే ఇవాళ హడావుడిగా కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చింది. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారు.




సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనం. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారు. మిగతా.. 10లో

## జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

- రూ.2,361 కోట్లతో ఏర్పాటుచేయనున్న కేంద్ర ప్రభుత్వం
- హైదరాబాద్-నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా ఈ ప్రాజెక్టు
- దీంతో లక్షా 74వేల మందికి ఉపాధి కల్పన
- దేశవ్యాప్తంగా రూ.28,602 కోట్లతో 10 రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు CCEA ఆమోదం.
- హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- ప్రధానమంత్రి మోదీ, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌కు ధన్యవాదాలు

2లో






## అబద్ధాల పునాదులపై జగన్ రాజకీయం

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం
- జగన్‌కు మంత్రి బహిరంగ లేఖ

అమరావతి,మహానాడు:


ఈ ఏడాది మేలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వెలువరించిన తీర్పు తరువాత కూడా గుణపాఠం నేర్చుకోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మిగతా.. 10లో

## సీఎస్‌లతో ప్రధాని వీడియో సమావేశం

అమరావతి,28 ఆగస్టు,మహానాడు:

తాగునీరు,జల్ జీవన్ మిషన్,పారిశుధ్యం,జాతీయ రహదార్లు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణం,రైల్వే ప్రాజెక్టులు,అమృత్-2.0 వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం కింద ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించేందుకు నిర్ధేశించిన పథకాలు, ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయా లని చెప్పారు. అదే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ ప్రాజెక్టలను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.పలు రైల్వే,రోడ్డు ప్రాజెక్టులు, నూతన పైపులైను నిర్మాణ ప్రజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని



ప్రధాని మోడి సిఎస్ లను ఆదేశించారు.

అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స ఫర్మేషన్ 2.0(అమృత్ 2.0)కింద మిగతా.. 2లో



శాశ్వత న్యాయమూర్తులుగా ఇద్దరు జడ్జీల ప్రమాణం

3లో



మార్చి నాటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

6లో




మూడు రాష్ట్రాల తీవ్ర పోటీలో ఫాక్స్‌కాన్‌ను ఆంధ్రా పట్టేనా?

8లో



వైసీపీలోకి మారలేదని టీడీపీ కార్యకర్తల భూములు కబ్జా

9లో

జనం గుండె చప్పుడు

మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 29, ఆగస్టు 2024

# రివర్స్ టెండర్ విధానం రద్దు

(మొదటిపేజీ తరువాయి..)

స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్ ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది.

వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ-ఆఫీస్‌తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది.

రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియ భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు.

రియల్ టైమ్ గవర్నెన్స్‌కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు.

డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు.

## కేబినెట్ నిర్ణయాలు :

### 1. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్:

07-03-2024న G.O. MS.No.41 ప్రకారం జారీ చేసిన ఉత్తర్వులను దృష్టిలో ఉంచుకుని మెరిట్ జాబితాలో మిగిలి పోయిన ఆసక్తిగల, అర్హులైన బి.కాం అభ్యర్థులను గ్రేడ్-2 కేటగిరిలో వార్డ్ వెల్ఫేర్ & డెవలప్ మెంట్ సెక్రటరీలుగా నియమించేందుకు 269 సూపర్ న్యూమరీ పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం..

స్టేట్‌మెంట్‌లో ఇచ్చిన వివరాల ప్రకారం జిల్లా వారీగా మరియు రాష్ట్ర ఖజానాపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఈ సిబ్బందిని చేర్చుకునే వరకు, కోర్టు ధిక్కార పరిధిలోకి రాకుండా మరియు ఆర్థిక శాఖ అంగీకారం మేరకు సాంఘిక సంక్షేమ శాఖలోని సంక్షేమ మరియు విద్యా సహాయకుల పోస్టులను ఖాళీగా ఉంచాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### 2. సాగునీటి రైతు సంఘాల ఎన్నికల నిర్వహణకు కేబినెట్ ఆమోదం :

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ యాక్ట్ – 2018 సెక్షన్ 4 ప్రకారం సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

మేజర్ ప్రాజెక్టుల్లో భాగంగా తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్ పరిధిలో సాగయ్యే 89,449 ఎకరాలు, మీడియం ప్రాజెక్టుల క్రింద మద్దువలసలో సాగు అయ్యే 24,877 ఎకరాలు, సూరంపాలెం మీడియం ప్రాజెక్టు క్రింద 11,931 ఎకరాలు మొత్తంగా 1,26,257 ఎకరాల ఆయకట్టు పరిధిని స్థిరీకరించడం, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ అండ్ ఫార్మేషన్ ఆఫ్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ నిబంధనలు – 2003 (జీవో ఎం.ఎస్ నంబర్ 20, I&CAD, తేది: 20.02.2003)లోని రూల్ 12(5)ను తొలగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

### 3. రివర్స్ టెండర్ విధానం రద్దు చేసిన కేబినెట్. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం:

2019లో లోపభూయిష్టంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానానికి స్వస్తి పలుకుతూ రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్‌కు సూచించారు.

G.O.MS నంబర్ 67, వాటర్ రిసోర్స్ (రిఫార్మ్) తేదీ: 16.08.2019 ప్రకారం రివర్స్ టెండరింగ్ ప్రక్రియకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు, అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలోని పనులను పిలువడం, ఖరారు చేయడం మరియు అప్పగించడం వంటి వాటిలో రివర్స్ టెండరింగ్‌కు బదులుగా సాంప్రదాయ టెండర్ ప్రక్రియను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

4. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు క్యాబినెట్ అంగీకారం:

ప్రస్తుతమున్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ. 1226.68 కోట్ల అంచనా వ్యయంతో SoR 2024-25 లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాలు బాగా కురుస్తున్నందున ప్రస్తుత సీజన్‌లో అన్ని రిజర్వాయర్లు, చెరువులు నిండే విధంగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.

విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. విశాఖపట్టణానికి మొదట లిఫ్ట్ విధానంలో నీరు అందిస్తాం.. పోలవరం పూర్తైన తర్వాత గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం.

గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయి. తుంగభద్ర గేటు కొట్టుకుపోయింది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమయస్ఫూర్తితో కర్ణాటక ప్రభుత్వం సమన్వయంతో 3 రోజుల్లోనే సమస్యను పరిష్కరించాం. ఇందుకుగాను సీఎం చొరవకు కేబినెట్ ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు మరమ్మత్తులు చేపడతాం.

5. హెూం: తేదీ 16.08.2021న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు G.O.Ms.No.91, హెూం (పెరోల్స్ & హెచ్ఆర్‌సి) డిపార్ట్‌మెంట్ ఉత్తర్వుల ప్రకారం అనంత పురంలోని వ్యవసాయ కాలనీలోని జైల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీ నెం.4461, కొండూరు రామ చంద్రారెడ్డి S/o కృష్ణా రెడ్డి, 73 ఏళ్లు, ముందస్తు విడుదలకు ప్రత్యేక రిమిషన్ మంజూరు కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తద్వారా బాహ్య ప్రపంచానికి, జైల్లో గడిపిన రోజులకు మధ్య అంతరం తెలుసుకొని సమాజంలో కలిసి పోయే తత్వం పెరుగుతుందన్న భావన..

### 6. ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణకు కేబినెట్ ఆమోదం. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దుకు తీర్మానం

2019కి ముందు ఎగ్జిక్యూటివ్, ఎన్ ఫోర్స్ మెంట్, డిస్టిలరీ వింగ్ లు ఒకే లైన్ ఆఫ్ కంట్రోల్ లో ఉంటూ సమర్థవంతంగా పనిచేసేవి. 2020 మే లో స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో ఏర్పాటుతో ఎక్సైజ్ సిబ్బందికి, సెబ్ కి మధ్య సమన్వయలోపం ఏర్పడింది. దీంతో అక్రమ మద్యం నియంత్రణ, నాన్-డ్యూటీ పెయిడ్ మద్యం మొదలైన నేరాల నియంత్రణపై పట్టు కోల్పోవడంతో 2019 – 24 మధ్య కాలంలో ఎన్డీపీఎల్ నేరాల సంఖ్య 66 శాతానికి పెరిగింది.

కేరళ, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో పర్యటించిన అధ్యయన బృందం ఆయా రాష్ట్రాల్లో ఒకే లైఫ్ లైన్‌తో పనిచేస్తున్న ఎక్సైజ్ శాఖ తీరును పరిశీలించి బాగుందని తెలిపింది. ఈ నేపథ్యంలో సెబ్ లోని సిబ్బందిని ఎక్సైజ్ శాఖలో ఉంచాలని ప్రతిపాదన చేసింది. గత ప్రభుత్వం "సెబ్"ను ఆదాయం పెంచుకునేందుకు విని యోగించలేదు.

గత ఎక్సైజ్ విధానం వల్ల రాష్ట్రానికి రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లిందని, సరియైన నియంత్రణ లేని కారణంగా రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లిందని, అలాగే ప్రజల ఆరోగ్యాలు కూడా దెబ్బతిన్నాయని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ ఈ నేపథ్యంలో నూతన ఎక్సైజ్ పాలసీ తీసుకురావాలని మంత్రివర్గానికి సీఎం సూచించారు.

7. పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ పేరు, బొమ్మలు, రాజకీయ పార్టీల లోగో తొలగించేందుకు కేబినెట్ ఆమోదం. 21.86 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలపై కొత్తగా రాజముద్ర ముద్రించి ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 77 లక్షల సర్వే రాళ్ళ పై మాజీ సీఎం జగన్ బొమ్మ తొలగించి వాటిని వినియోగించుకునేందుకు కేబినెట్ ఆమోదం. 22 ఏ, ఫ్రీ హెూల్డ్ భూములు వివాదాలపై రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కేబినెట్ ఆమోదం.. వివాదాలలో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్.

ప్రస్తుతం ఫైళ్ల దగ్ధం ఘటనలను కూడా దృష్టిలో ఉంచుకొని 29 లక్షల ఫ్రీ హెూల్డ్ ల్యాండ్స్ పై విచారణ చేపట్టాం. వీటిలో 16.66 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు విచారణలో తేలింది. అలాగే ఫ్రీహెూల్డ్ లో ఉన్న 25,230 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరిగినట్లు రెవెన్యూ శాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో అన్యాక్రాంతమైన భూములపై గ్రామ సభల్లో చర్చిస్తాం. అవి ఎలా అన్యాక్రాంతమయ్యాయో తెలుసుకునేందుకు ఫోరెన్సిక్ ఆడిట్ కూడా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్‌లో భూముల రికార్డులు తారుమారు కాకుండా మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీఎం కేబినెట్ కు సూచించారు.

8. కొత్తగా 2,774 రేషన్ దుకాణాల ఏర్పాటుకు కేబినెట్ నిర్ణయం..కొత్తగా ఏర్పాటు చేసిన రేషన్ షాపుల్లో ఈ -పోస్ మిషన్ ల కొనుగోలుకు రూ. 11.51 నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం.

**9. సాధారణ పరిపాలన శాఖ (రాటిఫికేషన్):** పీఏల జీతం 18,000 నుండి 36,000కు, పీఎస్‌ల జీతం 50,000లకు పెంచాలని చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

**10. సాధారణ పరిపాలన శాఖ (ఉద్యోగాల సృష్టి):** ప్రతి మంత్రికి నలుగురు చొప్పున (ఒక పీఆర్వో, ఒక విజన్ మెయింటెనెన్స్ అధికారి, సోషల్ మీడియా మేనేజర్స్ ఇద్దరు) మొత్తం 96 పోస్టులను మంజూరు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం. 3 వారాల్లో సంబంధిత నియామకాలను భర్తీ చేయాలని ఆదేశం..

**11. ఇండస్ట్రీ అండ్ కామర్స్ :** కృష్ణపట్నం ఇండ్రస్టియల్ సిటీ డెవలప్ మెంట్ లిమిటెడ్ (NICDIT) పేరును ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (AP - ICIDCL)గా, ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్‌లకు కూడా పేర్లు మార్చాలని నిర్ణయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### 12. ఇండస్ట్రీ అండ్ కామర్స్ ( శాండ్ పాలసీ):

ఇసుకపాలసీని పునరుద్ధరించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. సులభతర, సమర్థవంతమైన విధానానికి చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. డిజిటల్ విధానం ద్వారా ఇసుక బుకింగ్, ఇసుక లభ్యతను మెరుగుపరచడం, వినియోగ దారులకు రవాణాను సులభతరం చేయడం, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వంటి ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇసుకకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు.

### 13. వికసిత్ ఆంధ్ర @ 2047:

విజన్ డాక్యుమెంట్ రూపకల్పన లోప్రతి ఒక్కరూ భాగస్వామ్యులను చేయాలని, వారి సలహాలు, సూచనలు ప్రతిబింబించే విధంగా, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా విజన్ డాక్యుమెంట్ కు రూపకల్పన చేయాలని కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు. దీని కోసం గ్రామ సభలు నిర్వహించి ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, ఆలోచనలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి కేబినెట్ ను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు.

# సీఎస్‌లతో ప్రధాని వీడియో సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

పట్టణాల్లోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం,సీవరేజ్ ట్రీట్మెంట్ ప్రాజెక్టులు,తాగునీటి వనరుల చుట్టూ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్,రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే,ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి గంధం చంద్రుడు, మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌కు ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ

**న్యూఢిల్లీ,మహానాడు:** తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం మరో మెగా ప్రాజెక్టును రాష్ట్రానికి కేటాయిం చింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

బుధవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేంద్ర కేబినెట్ భేటీలో.. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా.. రూ.28,602 కోట్లతో దేశవ్యాప్తంగా 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్ ను ఏర్పాటుచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.2,361 కోట్లతో ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని తెలంగాణలోని జహీరాబాద్‌లో ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్రం స్పష్టంచేసింది. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుంది.

హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలోని న్యాలకల్, జరాసంగం మండలాల్లోని 17 గ్రామాల్లో జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం జరగనుంది. మొత్తం రెండు దశల్లో, దాదాపు 12,500 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించనుంది. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ & ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ (NICDIT) ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా.. 3,245 ఎకరాల్లో మొదటి దశలో పనులు ప్రారంభం అవుతాయి.

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ..పూణే-మచిలీపట్నం జాతీయ రహదారికి (NH-65) 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతోపాటుగా నిజాంపేట్-బీదర్ రాష్ట్ర రహదారి (SH-16), జహీరాబాద్-బీదర్ రాష్ట్ర రహదారి (SH-14) సమీపంలోనే ఉన్నాయి. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు 65 కిలోమీటర్లు, ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డుకు 10 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది.

ఈ ప్రాంతం.. జహీరాబాద్ రైల్వేస్టేషన్‌కు 19 కిలోమీటర్లు, మెటల్‌కుంట రైల్వేస్టేషన్‌కు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడినుంచి హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం 125 కిలోమీటర్ల దూరంలో.. ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ ట్రస్ట్ 600 కిలోమీటర్ల దూరంలో, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం పోర్టు 620 కిలోమీటర్ల దూరంలో ఉంది. కీలకమైన గ్యాస్ ట్యాప్ ఆఫ్ పాయింట్ (పెట్రోలియం ఉత్పత్తుల మైన్ పైప్‌లైన్) కూడా జహీరాబాద్-బీదర్ మధ్యలో.. ప్రతిపాదిత ప్రాజెక్టుకు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. జహీరాబాద్‌లో నిర్మించనున్న ఈ ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ మొదటి దశకు అవసరమైన 3,245 ఎకరాల స్థలానికి సంబంధించి.. 3,100 (దాదాపు 80%) భూమి రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఉంది. రాష్ట్రానికి సంబంధించి.. షేర్ హెూల్డర్స్ అగ్రిమెంట్ (SHA), స్టేట్ సపోర్ట్ అగ్రిమెంట్ (SSA) ఇప్పటికే పూర్తయ్యాయి.

ఈ ప్రాజెక్టు పూర్తయితే.. అటోమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు, రవాణా తదితర రంగాలకు ఊతం అందనుంది. దీంతోపాటుగా ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా.. లక్షా 74వేల మందికి ఉపాధి లభించడంతోపాటుగా.. దాదాపు రూ.10వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. దీనికి సంబంధించిన పర్యావరణ అనుమతులన్నీ అటవీ పర్యావరణ శాఖ నుంచి అందాయి. దేశవ్యాప్తంగా 6 ప్రధాన పారిశ్రామిక కారిడార్ల పరిధిలోని.. 10 రాష్ట్రాల్లో (ఉత్తరాఖండ్, పంజాబ్, హరియాణా, మహారాష్ట్ర, కేరళ, ఉత్తరప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్ (ఓర్వకల్లు, కొప్పర్తి), తెలంగాణ (జహీరాబాద్), రాజస్థాన్) ఈ 12 ఇండస్ట్రియల్ సిటీలు రానున్నాయి. అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్న సందర్భంలోనూ.. భారతదేశం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 776.68 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.65.3 లక్షల కోట్లు) ఎగుమతులు (వస్తువులుంసేవలు) చేసింది. ఇదే ప్రయత్నంలో మరింతగా ముందుకెళ్తూ.. 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల (దాదాపు రూ.170 లక్షల కోట్లు)ఎగుమతులు చేసే లక్ష్యంతోపాటుగా.. ఆత్మనిర్భర భారత్ నిర్మాణం దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం పచ్చజెండా ఊపింది.

తెలంగాణలోని జహీరాబాద్‌కు ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు గానూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ కి.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# 'ఫ్యాను' రెక్కలు ముక్కలు

(మొదటిపేజీ తరువాయి..)

వైసీపీ 'ఫ్యాను' రెక్కలు ముక్కలవుతోంది. మితిమీరిన అహంకారం-సహచరులు-అనుచరులను లెక్కచేయని నియంతృత్వానికి పార్టీ అధినేత జగన్ మూల్యం చెల్లించుకోనున్నారు. ఆయన నియంతృత్వాన్ని భరించలేని ఎంపీలు-ఎమ్మెల్సీలు తిరుగుబాటు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుని, సొంత దారి చూసుకుంటున్నారు. అందులో భాగంగా చీరాలకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత తన ఎమ్మెల్సీ-పార్టీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండలి చైర్మన్, పార్టీ అధినేత జగన్‌కు రాజీనామా లేఖ పంపించారు. ఇది జగన్‌కు అసమ్మతివాదులు ఇచ్చిన తొలి ఝలక్.

'మేం ఎక్కడున్నా మర్యాద, గౌరవం కోరుకుంటాం. అలాగే చిత్తశుద్ధితో పనిచేస్తాం. కానీ జగన్ దగ్గర కనీస మర్యాద-గౌరవం దక్కలేదు. ఆయన మాతో కూడా మాట్లాడకపోతే ఇక ఎవరితో మాట్లాడతారు? రాజకీయాలు తెలియని వారిని మాపై రుద్ది పెత్తనం చేయమంటే ఎంతకాలం భరిస్తాం? రాజకీ యాల్లో గౌరవం కోరుకునేవారు జగన్ దగ్గర ఎక్కువకాలం పనిచేయడం కష్టం. అందుకే ఆయన నాకు ఇచ్చిన ఎమ్మెల్సీ-పార్టీ పదవులకు రాజీనామా చేయడం నైతిక బాధ్యతగా భావించా. నాకు పదవి ఇచ్చినందుకు జగన్‌కు కృతజ్ఞతలు. కానీ మనిషిని మనిషిగా చూడలేని వైసీపీ నాయకత్వ విధా నాలు నచ్చలేదు. ఈ పరిస్థితి నా ఒక్కదానికే కాదు. అందరి పరిస్థితి కూడా ఇంతే ఉంది. నా అనుచరులతో సమావేశ మయి, ఏ పార్టీలో చేరాలో ప్రకటిస్తా'నని పోతుల సునీత చెప్పారు. కాగా ఆమె కూడా త్వరలో టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు.

కాగా ఎంపి మోపిదేవి రమణ గురువారం తన ఎంపీ-పార్టీ పదవులకు రాజీనామా చేయనున్నారు. అంతకుముందు ఆయన తన అనుచరులతో భేటీ అయ్యారు. వారిలో ఒక్క నగరం మండల నేత మినహా, మిగిలిన వారంతా మోపిదేవి వెంట నడుస్తామని హామీ ఇచ్చారు. మోపిదేవి వచ్చేనెల 9న టీడీపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆ మేరకు ఆయన ఎలాంటి షరతులు లేకుండా టీడీపీలో చేరనున్నారు. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా, రేపల్లె నుంచి విడిపోయే కొత్త నియోజకవర్గం నుంచి తనకు పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరినట్లు తెలుస్తోంది. మోపిదేవి చేరికకు మంత్రి అనగాని కూడా సుముఖంగానే ఉండటంతో మోపిదేవి చేరికకు మార్గం సుగమమయినట్లే.

నిజానికి మోపిదేవి రాజ్యసభ సీటును అప్పట్లోనే తిరస్కరించారు. తాను జనంలో తిరిగే నాయకుడినని, తనకు ఢిల్లీ వెళ్లడం ఇష్టం లేదని చెప్పినా జగన్ వినిపించుకోలేదు. ఇటీవలి ఎన్నికల్లో రేపల్లె నుంచి తనకు గానీ, తన సోదరుడికి గానీ అవకాశం ఇవ్వాలని కోరినా జగన్ పట్టించుకోకుండా, పెద్దగా గుర్తింపులేని వ్యక్తికి సీటివ్వడంతో అక్కడ పార్టీ ఓడిపోయింది. అప్పటినుంచీ మోపిదేవి పార్టీ అధినేత తీరుపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఇటీవల పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను జగన్ దృష్టికి తీసుకువెళ్లిన క్రమంలో, అవన్నీ నియోజకవర్గ ఇన్చార్జి చూసుకుంటాడన్న జగన్ వ్యాఖ్యలపై మోపిదేవి ఆగ్రహంతో రగలిపోయారు. ఆరకంగా జగన్ తనను పొమ్మనలేక పొగబెడుతున్నారని గ్రహించారు. జగన్‌వల్ల జైలు జీవితం అనుభవించిన తనకు సైతం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో, వైసీపీ నుంచి నిష్క్రమించ డమే ఉత్తమమన్న నిర్ణయానికి వచ్చారు.

కాగా నెల్లూరు జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్త బీద మస్తాన్‌రావు కూడా వైసీపీకి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన ఈపాటికే జిల్లాలోని తన అనుచరు లతో మాట్లాడినట్లు సమాచారం. పాయకరావుపేటకు చెందిన రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు కూడా, టీడీపీ వైపే అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఆయన కూడా జగన్ వైఖరిపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. వీరంతా టీడీపీ నాయకత్వంతో ఒక దశ చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఈ ముగ్గురూ బహుశా వచ్చే నెల మొదటి వారంలో వైసీపీకి రాజీనామా చేసి, టీడీపీలో చేరవచ్చని సమాచారం.

ఇక గత రెండేళ్ల నుండి జగన్‌తో విభేధిస్తున్న బీసీ నేత, ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాత్రం స్థానిక రాజకీయ సమీకరణల దృష్ట్యా, జనసేనలో చేరే అవకాశాలున్నాయంటున్నారు. నిజానికి జనసేనలో పిల్లి చేరికపై, గత కొద్దిరోజులుగా తూర్పు గోదావరి జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఆశించిన పిల్లి కుటుంబాన్ని జగన్ పట్టించుకోలేదు. ఇక తెలంగాణకు చెందిన బీసీనేత ఆర్.కృష్ణయ్య కూడా జనసేనలో చేరతారన్న ప్రచారం జరుగుతున్నప్పటికీ, తెలంగాణ రాజకీయ కోణం నుంచి చూస్తే ఆయన.. టీడీపీ లేదా బీజేపీలో చేరే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.

అంబానీ కంపెనీకి చెందిన ఎంపి పరిమళ నత్వానీ సాంకేతికంగా వైసీపీలో ఉన్నప్పటికీ, ఆయన మనసు నిరంతరం బీజేపీలోనే ఉంటుందనేది బహిరంగం. ఈ క్రమంలో ఆయన బీజేపీలో చేరడం ఖాయమంటున్నారు. ఇక నిరంజన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, అయోధ్య రామిరెడ్డి అడుగులు కూడా బీజేపీ వైపేనంటున్నారు. వీరంతా జగన్‌కు బలమైన మద్దతుదారులు కావడం గమనార్హం.

అయితే.. తన వ్యాపార-రాజకీయ రక్షణ కోసం, వీరిలో కొందరిని స్వయంగా జగన్ బీజేపీలోకి పంపిస్తున్నారన్న చర్చ కూడా జరుగుతోంది. నిజానికి జగన్ తొలుత.. తన పార్టీ ఎంపీలందరినీ గంపగత్తుగా బీజేపీలోకి పంపించే ప్రతిపాదన చేశారంటున్నారు. ఆ తర్వాత నెంబర్‌టూగా ఉన్న ఓ ఎంపి.. తానే అందరినీ బీజేపీలోకి తీసుకువస్తానని, తానైతే ఎలాంటి షరతులు పెట్టనని, అదే జగన్ అయితే రాజకీయ-వ్యాపార రక్షణకోసం అనేక షరతులు విధిస్తారని బీజేపీ నాయకత్వం వద్ద విశ్లేషించినట్లు, వైసీపీ వర్గాల్లో ప్రచారం జరిగింది.

దానితో బీజేపీ నాయకత్వం కూడా, ఆ నెంబర్ టూ ఎంపీ ప్రతిపాదనవైపే మొగ్గు చూపిందంటున్నారు. అయితే టీడీపీ నుంచి వచ్చిన బీద మస్తాన్ టీడీపీ వైపు, తన జిల్లాలో ఎలాంటి బలం లేని బీజేపీలో చేరితే ఉపయోగం లేదని భావించిన పిల్లి సుభాష్ జనసేన వైపు, అదే కారణంతో గొల్లబాబూరావు టీడీపీ వైపు మొగ్గు చూపారన్న ప్రచారం జరుగుతోంది.

కాగా తన పార్టీలో నెంబర్ టూగా ఉన్న ఆ ఎంపి.. తన ఎంపీలను బీజేపీలోకి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారం తెలుసుకున్న జగన్, ఆయనపై ఆగ్రహంతో రగిలిపోయారు. ఆ తర్వాతనే ఒక మహిళా అధికారి వ్యవహారం బయటకొచ్చిందని, నిజానికి ఆ కథ తాడేపల్లి నుంచే నడిచిందన్న ప్రచారం వైసీపీ వర్గాల్లో ఇప్పటికీ వినిపిస్తుంది. ఆ ఎంపీకి బీజేపీలో ప్రవేశం లేకుండా చేసేందుకే ఆ అనైతిక ఎపిసోడ్‌ను నడిపించారన్న ప్రచారం జరిగింది.

ఇదిలా ఉండగా.. జగన్ సమీప బంధువు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా జగన్‌పై అసంతృప్తితో రగిలి పోతున్నారు.

తాను ఇటీవల ఈవీఎంల పనితీరుపై ప్రారం భించిన యుద్ధానికి మద్దతునివాల్సిన జగన్, ఇప్పటిదాకా అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. గత ఎన్నికల్లో పార్టీ నుంచి ఆర్థికంగా ఎలాంటి దన్ను లభించని బాలినేనికి.. ఇప్పటిదాకా జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఓడినప్పటికీ జిల్లాలో బలమైన వర్గం, అనుచరులున్న బాలినేని జనసేన వెపు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.

3
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 29, ఆగస్టు 2024

# సాక్షిపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్

- 29న విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి
- చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి శీర్షికతో వెలువడిన కథనంపై లోకేష్ న్యాయపోరాటం

**అమరావతి, మహానాడు:**

సాక్షిపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 29న జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి శీర్షికతో 2019 అక్టోబర్ 22న సాక్షిపత్రికలో ఓ కథనం వెలువడింది. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ కథనాన్ని ప్రచురించారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని సాక్షికి పంపించారు. సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో తాను అసలు విశాఖలోనే లేనని ఖండించారు.




ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్ఠని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్ళినా ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రోటోకాల్ సౌకర్యాలు తాను స్వీకరించలేదని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో చాలా రోజులుగా వాయిదాలు పడిన ఈ కేసు మంత్రి నారా లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్‌తో మళ్ళీ మొదలు అవుతోంది.

### జ్వరాలు వణికిస్తున్నా
# మత్తు వీడని ఆరోగ్య శాఖ

- కూటమి సర్కారుపై షర్మిల ఫైర్

**విజయవాడ, మహానాడు:**

రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రజలను వణికిస్తున్నా వైద్య ఆరోగ్య శాఖకు నిద్రమత్తు వీడడం లేదని ఎన్డీయే కూటమి సర్కారుపై ఏపీసీసీ చీఫ్ షర్మిల మండి పడ్డారు. ఈ మేరకు ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. జ్వరాలతో ప్రభుత్వాస్పత్రులు నిండిపోతున్నా.. ?కూటమి సర్కారుకి కనీసం సూది గుచ్చినట్టయినా లేదని విమర్శించారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..

డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో రాష్ట్రం జ్వరాంధ్ర ప్రదేశ్‌గా మారింది... పల్లెలు మంచం పట్టాయి. బాధితులతో ఆసుపత్రులు నిండిపోయాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకే మంచంపై ఇద్దరు, ముగ్గురు రోగులకు చికిత్స అందిస్తున్న దీన దుస్థితి. ఓపి ఫుల్.. వైద్యం నిల్.. అన్నట్లు ఉంది రాష్ట్రంలో సర్కారు వైద్యం పరిస్థితి.

ఏ గ్రామం చూసినా, ఏ వార్డు చూసినా జ్వరాలతో జనాలు మంచం పట్టిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. రోజు రోజుకీ పరిస్థితి విషమిస్తుంటే కమిటీల పేరుతో ఆరోగ్య శాఖ మంత్రి కాలయాపన చేస్తున్నారు తప్పితే ..నియంత్రణకు చర్యలు మాత్రం లేవు. గత సర్కారును తిడుతూ ఐదేళ్లు కాలయాపన చేసేస్తారా? వర్షాకాలం కాబట్టి జ్వర తీవ్రత ఉంటుంది, అటు పారిశుద్ధ్యం, ఇటు ఆసుపత్రుల్లో సదుపాయాలు చూసుకోవాలని ప్రత్యేకంగా చెప్పాలా..?



మన్యంలో ఇంటికొకరు మంచాన పడితే.. జ్వరాలను అరికట్టడంపై ఇంతవరకు కార్యాచరణ లేకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.

రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ తలపిస్తోంది.. విష జ్వరాల కాటుకు ప్రజలు బలి కాకముందే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. తక్షణం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.. మందుల కొరత లేకుండా చూడాలి. గ్రామీణ, పట్టణ, ఏజెన్సీ ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి. అన్ని శాఖలతో కూడిన సమర్ధవంతమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, పరిస్థితి అదుపులో వచ్చేవరకు ముఖ్యమంత్రి నేరుగా పర్యవేక్షించాలని, జ్వరాల పీడ నుంచి రాష్ట్ర ప్రజలను రక్షించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.



### మంజూరైన గృహాలను
# నిర్మించకుంటే రద్దయ్యే అవకాశం

- రానున్న జూన్ నాటికీ మంజూరైన ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలి.
- గృహనిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయండి.
- కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం
- ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా.జి. సృజన.

**జి కొండూరు, ఆగస్టు 28:**

పేదవానికి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై పథకం ద్వారా పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగిందని లబ్ధిదారులు మంజూరైన ఇళ్ల నిర్మాణం చేపట్టి రానున్న జూన్ మాసం నాటికీ పూర్తి చేయకుంటే నిధులు విడుదలయ్యే అవకాశం ఉండదని గృహాలను నిర్మించుకోవడంలో లబ్ధిదారులుకు పూర్తి సహాయ



సహకారాలు అందిస్తామని నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన సూచించారు.

జి కొండూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న గృహనిర్మాణ లేఅవుట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ జి. సృజన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి అనంతరం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి కొండూరు సమీపంలో నిర్మిస్తున్న లేఅవుట్ నందు 360 మంది లబ్ధిదారులకు గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

వీటిలో 51 గృహ నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని



164 బిలో బేస్మెంట్ లెవెల్, 91 బేస్మెంట్ లెవెల్, 2 లింటల్ లెవెల్, 11 రూఫ్ లెవెల్, 34 రూఫ్ కాస్టింగ్ లెవెల్ దశలలో ఉన్నాయన్నారు. పేదలకు మంజూరు చేసిన గృహాలను రానున్న జూన్ నాటికీ తప్పనిసరిగా పూర్తి చేయవలసి ఉటుందన్నారు. నిర్మాణాలను చేపట్టకుంటే మంజూరైన గృహాలు రద్దవుతాయని భవిషత్తులో కేంద్ర ప్రభుత్వం నుండి గృహాలు మంజూరయ్యే అవకాశం ఉండదన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గృహ నిర్మాణాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలలో రోడ్లను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు చెల్లింపుల విషయంలో నిధుల కొరత లేదని పూర్తి చేసిన పనులకు ఎప్పటికప్పుడు చెల్లింపులు జరిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నివేదిక సమర్పించాలని జలజీవన్ మిషన్ ఉపాధిహామీ నిధులతో పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సృజన ఆదేశించారు.

లేఅవుట్ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. రజిని కుమారి, హౌసింగ్ ఇఇ గఫూర్, డీఈ శ్రీనివాసరావు, డీఎస్ఓ మోహన్ బాబు, ఎంపీడీవో అనురాధ పాల్గొన్నారు.




### మహిళా మోర్చా రికార్డు స్థాయిలో
# సభ్యత్వ నమోదు చేయాలి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ, మహానాడు:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సభ్యత్వ నమోదులో మహిళా మోర్చా కీలక పాత్ర పోషించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. పార్టీ మహిళా మొర్చా ఆంధ్రప్రదేశ్ సభ్యత్వ నమోదుపై వర్క్ షాప్ బుధవారం విజయవాడ స్టేట్ ఆఫీస్ లో ఉదయం 10గంటలకు జరిగింది. ముఖ్య అతిథిగా పురందేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళా మొర్చా స్టేట్ అధ్యక్షురాలు నిర్మలా కిషోర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. నేషనల్ సోషల్ మీడియా ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ సభ్యత్వ నమోదు ప్రభారీ సుజాత పాడే పాల్గొని సభ్యత్వ నమోదు గురించి వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేయటంతో పాటు ఆంధ్రరాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాన్ని ఎలా నమోదు చేయాలని అనే విషయాలనుపై చర్చించారు. అలాగే జిల్లా, మండలస్థాయి సమావేశాలు కూడా నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో మహిళా మొర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లాస్థాయి, మండల స్థాయి సభ్యులు పెద్దఎత్తున పాల్గొని తమ తమ జిల్లాల్లో, మండలాల్లో అత్యధికంగా సభ్యత్వ నమోదు, కార్యాచరణ దిశగా సమావేశం విజయవంతమైంది.

# జగన్ సర్కారు భోజనం బిల్లులు చెల్లించలేదు!

- ‘వారధి’కి బాధిత మహిళల ఫిర్యాదు
- ఈ వ్యవహారాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తా..
- బీజేపీ ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణు కుమార్ రాజు హామీ

**విజయవాడ, మహానాడు:**

వైసీపీ ప్రభుత్వం హయాంలో 2019 నుండి 2023 సంవత్సరం వరకు అరకు పార్లమెంట్ పరిధిలో యువజన శిక్షణ కేంద్రాల్లో పెట్టిన భోజనాల బిల్లులు రూ. 72 లక్షలు చెల్లించలేదని పి.జయ, ఝాన్సీ, సరస్వతి ఫిర్యాదు చేశారు. వీరితో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడిన అనంతరం ఈ అంశాలు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ(బీజేపీ) వారధి కార్యక్రమం బుధవారం జరిగింది. పాడేరు ఐటీడీఏ పరిధిలో యువజన శిక్షణా కేంద్రాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా భోజనాలు పెట్టాలని ఆదేశించిన ఐటీడీఏ పీవో దాదాపు నాలుగేళ్ళ నుంచి బకాయిలు చెల్లించలేదని ఫిర్యాదు వచ్చింది. ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ సీతంపేట, కె.ఆర్.పురం, రంపచోడవరం, శ్రీశైలం, పార్వతీపురంలో కూడా ఐటీడీఏ బకాయిలు చెల్లించలేదన్న విషయం కూడా ఆరా తీయాల్సిన అవసరం ఉందని విష్ణు కుమార్ రాజు అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ఏపీఎస్ఎస్డీసీ ఆర్డర్ ప్రకారం ట్రైనింగ్ ఇచ్చిన ట్రైనింగ్ పార్టనర్స్‌కు కుడా బకాయిలు చెల్లిచలేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు. బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసే దేవానంద్, పార్టీ సీనియర్ నేత పైడి వేణు గోపాల్, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత న్యాయమూర్తులుగా ఇద్దరు జడ్జీల ప్రమాణం

- ఇద్దరు శాశ్వత న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం
- జడ్జిలతో ప్రమాణ స్వీకారం చేయించిన సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్

**అమరావతి,మహానాడు:**

హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, జస్టిస్ వెణుతురుమల్లి గోపాల కృష్ణా రావు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రాంగణంలోని ఫస్ట్ కోర్టు హాల్‌లో బుధవారం ఉదయం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఇరువురితో దైవసాక్షిగా ప్రమాణం చేయించారు. ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న ఇరువురిని సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను భారత రాష్ట్రపతి ఆమోదించిన పిదప వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. న్యాయమూర్తుల కుటుంబ సభ్యులు, న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, హైకోర్టు సిబ్బంది ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.



# బడ్జెట్‌లో అన్నదాత అభ్యున్నతికి సింహాభాగం

- యూపీ మంత్రికి చెప్పిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,మహానాడు:**

రైతుల అభ్యున్నతికి రాష్ట్ర బడ్జెట్‌లో సింహాభాగం కేటాయించామని, అలాగే రైతు రుణమాఫీ కోసం 31,000 కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సూర్యప్రతాప్ షాహి కి తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. రాష్ట్ర పర్యటనకు బుధవారం వచ్చిన ఉత్తరప్రదేశ్ మంత్రిని మంత్రి తుమ్మల ఐటీసీ కోహినూర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా దేశంలో నెలకొన్న ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులపై ఇరురాష్ట్రాల మంత్రులు చర్చించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. తమ ప్రభుత్వం ప్రైవేట్, పబ్లిక్ రంగంలో విత్తనోత్పత్తి సంస్థలను భారీగా ప్రోత్సహిస్తోందని, తద్వారా రైతుల నికర ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో భారీ ఎత్తున ఆయిల్ పామ్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. త్వరలో ఆయిల్ పామ్ ను ఉత్పత్తి చేసే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే మొదటిస్థానంలో నిలబెడుతామని మంత్రి అన్నారు.

ఉత్తరప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి షాహి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో, రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. తమ రాష్ట్రంలో 9 వ్యవసాయ పరంగా జోన్లు ఉన్నాయని, చెరకు పంటలో యాంత్రీ కరణ తీసుకురావడం, చక్కెర కర్మాగారాలను భారీ ఎత్తున ఆధునీకరించడం ద్వారా రైతుల నికర ఆదాయాన్ని పెంచామని తెలిపారు. కానీ చెరకు పంట సాగులో తమ ప్రభుత్వానికి నీటి నిర్వహణ ఖర్చు ఎక్కువ కావటం, విద్యుత్‌ను అధిక మొత్తంలో వినియోగించటం చేత పంటమార్పిడి దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మలను తమ రాష్ట్రానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందర్, కమిషనర్ గోపి, ఉత్తర ప్రదేశ్ సీఎం సలహాదారు అవనీష్ కే అవస్తి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రవీందర్ పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024

## ముంబై నటిని వేధించిన
# ఐపీఎస్‌లను అరెస్టు చేయండి

- **అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య విజ్ఞప్తి**



**అమరావతి, మహానాడు:**
ఐదేళ్ళ వైకాపా పాలనలో జరిగిన అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయని, ముంబై నటి పట్ల విజయవాడలోని ఇద్దరు ఐపీఎస్ లు వ్యవహరించిన తీరు మహాదారుణంగా ఉందని, వారిని అరెస్టు చేయాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య ప్రభుత్వ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. వైకాపా నాయకుని ప్రేమ వ్యవహాన్ని పురస్కరించుకుని అప్పటి ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో నాటి విజయవాడ పోలీసు కమీషనర్ కాంతి రాణా తాతా, డీసీపీ విశాల్ గున్నీ నేతృత్వంలో ఒక పోలీసు బృందం విమానంలో ముంబై వెళ్లి, అక్కడ నుంచి నటిని, ఆమె తల్లిదండ్రులను ఏపీకి తీసుకుని వచ్చి బెదిరించి, 18 రోజులు బంధించి, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపి, బెయిల్ మీద విడుదల చేసి, తెల్ల కాగితాలపై సంతకాలు పెట్టించుకొని పంపారని చెప్పారు.

ఈ సంఘటన ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో జరిగిందని, వైకాపా నాయకునితో ముంబై నటి ప్రేమ వ్యవహారం బయటికొస్తే, రాజకీయంగా వైకాపా పార్టీకి భారీ నష్టం ఉంటుం దని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మౌఖిక ఆదేశాలతోనే సజ్జల గుట్టుచప్పుడు కాకుండా గూడుపుఠాని వ్యవహారాన్ని పూర్తి చేశారన్నారు. ఈ మొత్తం డీల్‌లో పెద్ద ఎత్తున సొమ్ము చేతులు మారాయని చెప్పారు. ముంబై నుంచి నటిని, తల్లిదండ్రులను తీసుకుని వచ్చి, మీడియాతో మాట్లాడిస్తేనే ఏం జరిగిందో తెలుస్తోందని పేర్కొన్నారు.

రౌడీల్లా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని తొత్తులుగా పని చేసిన ఐపిఎస్‌లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నటుడిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మహిళగా హోం మంత్రి చొరవ తీసుకుని సజ్జల చీకటి బాగోతాన్ని, ముంబై నటి అంశాన్ని ప్రజలకు తెలియజేయాలని బాలకోటయ్య విజ్ఞప్తి చేశారు.

# కవితకు బెయిల్...

- **కాంగ్రెస్, బీజేపీ వ్యాఖ్యలపై జగదీష్ మండిపాటు!**

**హైదరాబాద్, మహానాడు:**
ఎమ్మెల్సీ కవిత బెయిల్ అంశం మీద కాంగ్రెస్, బీజేపీ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. కవిత బెయిల్ అంశంపై కాంగ్రెస్ , బీజేపీలవి చిల్లర మాటలు..

సుప్రీం కోర్టుని తప్పు బట్టే పద్ధతుల్లో కొంతమంది మాట్లాడుతున్నారు.. నిరాధారమైన కేసని మొదటి నుండి చెబుతున్నాం... మేం ఊహించినట్లుగానే కవిత ముత్యంలా బయటకు వచ్చారు. చరిత్రల్లో సీబీఐ, ఈడీలు నమోదు చేసిన పరమ చెత్త కేసుల్లో ఇదొకటి..

పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్, కేజ్రీవాల్‌ని ఇబ్బందిపెట్ట డానికే ఈ కేసు పెట్టారు... విచారణ సందర్భంగా ఆధారాలు లేకపోవడంతో ఈడీ సీబీఐ న్యాయవాదులు ఇబ్బందిపడ్డారు.. నోట్ల కట్టలతో పట్టపగలు దొరికి అధికారం చేలాయిస్తున్న మీరు నిరాధార కేసులో కవిత బెయిల్‌పై వస్తే ఏడుపెందుకు? టీ కాంగ్రెస్సే మోడీకి బీ టీమ్‌గా పనిచేస్తోంది... మోడీ దగ్గర రేవంత్ కి ఉన్న ప్రాధాన్యత కిషన్ రెడ్డి, బండిలకు లేదు...



ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

రేవంత్ సీఎం కావడం మోడీ చాయిసే...వాల్మీకి కుంభకోణంలో టీ కాంగ్రెస్ నేతల ప్రమేయం ఉన్నా బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు... కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేసీఆర్‌పై అక్కసు వెళ్లగక్కి వారి బలహీనతలను బయటపెట్టుకుంటున్నాయి... లిక్కర్ కేసులో రాహుల్, రేవంత్ లు విరుద్ధంగా మాట్లాడుతున్నారు... అయితే గయితే పీసీసీ సహా తెలంగాణా కాంగ్రెసే బీజేపీలో విలీనమౌతుంది... బీఆర్ఎస్ ఏ పార్టీలో విలీనం కాదు.. ఎప్పటికయినా మోడీ, రాహుల్ కి ప్రత్యామ్నాయం కేసీఆరే..

# ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆరోగ్య స్థితిపై మంత్రి లోకేష్ ఆరా!

**నూజివీడు, మహానాడు:**
నూజివీడు ట్రిపుల్ ఐటీలో గత మూడు రోజులుగా విద్యార్థులు పెద్దఎత్తున అనారోగ్యానికి గురయ్యారన్న సమాచారంతో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ మేరకు బుధవారం ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల అయింది. విద్యార్థుల వార్త నన్ను ఆందోళనకు గురిచేసింది. దీనిపై తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు. ఇటువంటివి పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని ఆయన పేర్కొన్నారు.



# సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- **టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి**

**దర్శి, మహానాడు:**
సీజనల్ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) 'దర్శి' ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో జ్వరాలతో ప్రజలు మంచాన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వైద్య బృందం అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. ప్రజలకు కూడా ముందస్తు జాగ్రత్తలు చెప్పాలని, ప్రభుత్వ వైద్య శాలలో 24 గంటలు వైద్యం అందేలా సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అనుభవజ్ఞులు గౌరవనీయులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య ఆరోగ్యానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆలోచనలు చేస్తు న్నారన్నారు.


ఆసుపత్రిలో ప్రధానంగా మరుగుదొడ్లు, మంచినీరు, పరిసరాల పరిశుభ్రతలపై దృష్టి పెట్టాలని ఆమె వైద్యాధికారులు కోరారు. ఎంతమంది రోగులు ప్రస్తుతం ఇన్ పేషెంట్లుగా ఉన్నారు? ఓపీలు ఎన్ని వస్తున్నాయి? మందులు అందు తున్నాయా? లేదా? అందుకు సంబంధించిన వస్తువులపై డాక్టర్ లక్ష్మి ఆరా తీశారు.



ప్రభుత్వపరంగా వైద్యశాలలో వస్తువుల మెరుగుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ వైద్యశాలలో ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించాలని సూచించారు.

# పంట కొనుగోలు కేంద్రాలపై సర్కారు నిర్లక్ష్యం

- **సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ**



**హైదరాబాద్, మహానాడు:**
ప్రభుత్వం తరుపున పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ప్రభుత్వ తీరును ఎండగడుతూ సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.

**గౌరవనీయులైన ముఖ్యమంత్రికి,**
ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించవచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ. 6,000 నుంచి రూ. 6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ. 2,500 పైగా నష్టపోతున్నారు.

### కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం

మద్దతు ధరకు వ్యాపారులు పంటలు కొనుగోలు చేయని పరిస్థితుల్లో కేసీఆర్ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేది. దీంతో మార్కెట్ లో పోటీ ఏర్పడి వ్యాపారులు సైతం ఎక్కువగా చెల్లించి పంటలు కొనుగోలు చేసేవారు.

కానీ ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వ ర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక పోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారింది. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. పంట మొత్తం అమ్ముకున్నాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే దళారులకు ఉపయోగంగా ఉంటుంది తప్ప రైతన్నలకు కాదన్న విషయాన్ని మీరు గుర్తించాలి.

### రైతన్నను మరోసారి మోసం చేశారు

ఇప్పటికే రుణమాఫీ, రైతుబంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం... మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారు. రైతుల నెత్తిన మరోసారి టోపీ పెడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారింది.

### రైతు వ్యతిరేక విధానాలు వీడాలి

ఎన్నికలకు ముందు ఒక తీరుగా, అధికారంలోకి వచ్చాక మరొక తీరుగా వ్యవహరించడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

## అర్చక వేతనాల పెంపుపై
# అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘ హర్షం



**ఒంగోలు, మహానాడు:**
రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాదాయశాఖపై సమీక్ష నిర్వహించి, రూ. 10 వేలు వేతనం వచ్చే అర్చకులకు ఇకపై రూ. 15 వేలుగా పెంచడం హర్షణీయమని అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘ రాష్ట్ర టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ లంకా ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి 10 వేలకు పెంపు, నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ. 3 వేలు భృతి ఇవ్వటానికి చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలోని దేవాలయాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరయాలని, అపచారాలకు చోటు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించటం శుభపరిణామం అన్నారు.

భక్తులు ప్రశాంతత కోసం, తమ బాధలు దేవుడితో చెప్పుకోవడం కోసం ఆలయాలకు వస్తారని అలాంటి వారికి మంచి దర్శనం, చక్కటి వాతారణం కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తీసుకున్న అభివృద్ధి చర్యలపై, బ్రాహ్మణ జాతి అభివృద్ధికి దోహపడుతున్నందుకు, సంబంధిత మంత్రులకు ఆదేశాలు జారీ చేయడంపై ఏబీబీఎం తరపున డాక్టర్ లంకా తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



# హ్యాట్సాఫ్ డాక్టరమ్మా!

- **క్షతగాత్రులను ఆదుకున్న టీడీపీ 'దర్శి' ఇన్‌చార్జి లక్ష్మి**

**దర్శి, మహానాడు:**
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి వైద్య సేవలు అందించి, తన వైద్య వృత్తికి వన్నెతెచ్చారు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి. వివరాలివి. ఒక శుభకార్యానికి డాక్టర్ లక్ష్మి బుధవారం దర్శి నుండి పోతవరం వెళుతున్నారు. అయితే, ఆ మార్గంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో పి.చెన్నకేశవులు (28)కు గాయాలయ్యాయి. క్షతగాత్రుని పరిస్థితికి చలించిన ఆమె, తక్షణం ప్రయాణం ఆపి, ప్రాథమిక వైద్యం అందించారు. అంతేకాకుండా, అదనపు వైద్యం కోసం ఆర్థిక సాయం అందించి, దర్శి ప్రభుత్వాస్పత్రికి పంపించారు. ఆమె సేవలను తెలుసుకున్న పలువురు ఆమెను అభినందించారు. కాగా, గాయపడ్డ కేశవులు సాయినగర్ వాసి.

# చేరికలతో బీజేపీ బలోపేతం

- **పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**విజయవాడ, మహానాడు:**
భారతీయ జనతాపార్టీ(బీజేపీ)లో కొత్తవారు చేరుతుండడం వల్ల పార్టీ బలోపేతం అవుతుందని, బీజేపీ.. జాతీయ భావా లతో పనిచేసే కార్యకర్తల సమూహం అని పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం అద్దంకి నియోజకవర్గం నుంచి సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాషాయ కండువా కప్పుకోవడంతో పాటు బాధ్యతలు కూడా తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆలోచనలకు అనుగుణంగా పార్టీ నడుస్తోందన్న విషయాన్ని ఆమె ప్రస్తావిస్తూ... అద్దంకి నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని పురందేశ్వరి వ్యక్తం చేశారు. జాగర్లమూడివారిపాలెం సర్పంచ్ వెంకటరత్నంను కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024





## తెలంగాణలో అడుగుపెట్టిన 'సంగం'

- శ్రీనివాస్‌నగర్‌లో డెయిరీ ఏర్పాటు

మిర్యాలగూడ, మహానాడు:

సంగం డెయిరీ తన వ్యాపారాన్ని విస్తరించే క్రమంలో తెలంగాణలో అడుగుపెట్టింది. తాజాగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామంలో లక్షన్నర లీటర్ల కెపాసిటీతో అత్యాధునికమైన యంత్ర సామగ్రితో కూడిన డెయిరీని ఏర్పాటు చేసింది. ట్రైయిల్ రన్ ప్రారంభించేందుకు బుధవారం చైర్మన్ దంపతులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, జ్యోతిర్మయి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ డెయిరీ నుండి నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాదు, మహబూబ్ నగర్ తదితర జిల్లాలకు ఉత్పత్తులు చేరవేయనున్నామని, అలాగే ప్లాంట్ కు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల్లో ఆరు చిల్లింగ్ సెంటర్లను త్వరలో ఏర్పాటు చేయబోవుతున్నట్టు నరేంద్ర కుమార్ వెల్లడించారు. భవిష్యత్తులో మూడు లక్షల లీటర్ల కెపాసిటీకి విస్తరించే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్టు వివరించారు. కాగా, మిర్యాలగూడ ప్లాంటు వద్ద కంపెనీ పాలకవర్గ సమావేశం కూడా జరిగింది. కార్యక్రమాల్లో పాలకవర్గ సభ్యులు, మేనేజింగ్ డైరెక్టర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైల్వేబోర్డు చైర్మన్‌గా తొలిసారి దళితుడి నియామకం


న్యూఢిల్లీ,మహానాడు:

ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ అధికారి సతీష్ కుమార్ రైల్వే బోర్డు చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. షెడ్యూల్డ్ కులం నుండి ఈ స్థానానికి ఎంపికైన మొదటి వ్యక్తి ఈయనే కావడం విశేషం. ఆగస్టు 31న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత బోర్డు చైర్‌పర్సన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస జయ వర్మ సిన్హా స్థానంలో కుమార్ సెప్టెంబర్ 1నుంచి పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీస్ సభ్యుడు (ట్రాక్షన్ అండ్ రోలింగ్ స్టాక్), రైల్వే బోర్డు చైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పదవికి సతీష్ కుమార్ నియామకం కావడంపై క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.

సతీష్ కుమార్ ఎవరంటే..

ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ 1986 బ్యాచ్‌కు చెందినవారు సతీష్ కుమార్. 34 ఏళ్ళకు పైగా భారతీయ రైల్వేలకు విశేషమైన సేవలందించారు. నవంబర్ 8, 2022న, ప్రయాగ్‌రాజ్ నార్త్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. జైపూర్‌లోని ప్రతిష్ఠాత్మక మాలవ్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్(బి.టెక్) పూర్తి చేశారు. ఆపరేషన్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాతో తన పరిజ్ఞానాన్ని మరింత పెంచుకున్నారు. ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ నుండి సైబర్‌లా పూర్తి చేశారు.

కుమార్ మార్చి 1988లో ఇండియన్ రైల్వేస్‌తో తన కెరీర్‌ను



ప్రారంభించారు. అప్పటి నుండి అనేక జోన్‌లు, డివిజన్‌లలో వివిధ కీలకమైన పదవులను నిర్వహించారు. తన పదవీకాలంలో కొత్త సంస్కరణలు ఆవిష్కరించడం, రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచడం, క్లిష్టమైన భద్రతా వ్యవస్థకు మెరుగులు దిద్దడం వంటి కీలకపాత్రలు పోషించారు.

## రేవంత్ రెడ్డిది పులి మీద స్వారీ!

- సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు

హైదరాబాద్, మహానాడు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పులి మీద స్వారీ చేస్తున్నారని, చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలని,

చెరువుల పునరుద్ధరించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ మేరకు ఆయన మగ్దూం భవన్ లో మీడియాతో మాట్లాడారు. ఐపిఎస్ రంగనాథ్ మంచి మనిషి... పనిలో స్పీడ్ ఉంది... చెరువు శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలి.. హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాలు అయ్యాయి లిస్ట్ హైడ్రా విడుదల చేయాలి. కవిత విడుదలను రాజకీయం చేస్తున్నారు.. కవిత ఆడపిల్ల.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు డిసైడ్ చేస్తాయి. ఆమెకు బెయిల్ రావడాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు.. ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు? రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కెసీఆర్ తో చూసుకోండి ఆమెపై రాజకీయం ఎందుకు.. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకు.. ఇచ్చినవి ఇచ్చాము అని చెప్పండి ఇవ్వనివి లేదు అని చెప్పండి.. రేషన్ కార్డు నిబంధన ఎందుకు, చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు వారికి రుణమాఫీ చేయరా...



ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలి. సెప్టెంబర్ 17ను అధికారికంగా గుర్తించాలి... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు... ముస్లిం, హిందువుల మధ్య జరిగిన ఘర్షణ కాదు... సెప్టెంబర్ 17ను అధికారికంగా చేస్తే ముస్లింలు వ్యతిరేకించరు... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలి. ఆర్‌ఎస్‌ఎస్‌కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదు...





## బ్రిటిష్ బృందంతో మంత్రి నారాయణ భేటీ

అమరావతి, మహానాడు:

సచివాలయంలో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఒవెన్, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ భేటీ అయ్యారు. బ్రిటిష్ బృందం సీఎం చంద్రబాబుతో భేటీకి ముందు మంత్రిని బుధవారం కలిసింది.ఐ

రాష్ట్రంలో పట్టణాలు, నగరాలను ఎలా అభివృద్ధి చేయాలనుకుంటుందనే విషయాన్ని బ్రిటిష్ బృందానికి మంత్రి నారాయణ వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్‌కు మంత్రి పూసగుచ్చినట్టు వివరించారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలి

- సీపీఎం నేతల డిమాండ్

శ్రీకాకుళం, మహానాడు:

రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.యుగంధర్ డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు బి.కృష్ణమూర్తి అధ్యక్షతన విద్యుత్ అమరవీరుల సంస్క రణ సభ జరిగింది. 2000 ఆగస్టు 28న బషీర్ బాగ్ కాల్పులలో విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని గత వైసీపీ ప్రభుత్వం నిర్ణయించిందని, అదానీ, షిరిడి సాయి తదితర కంపెనీలకు కాంట్రాక్టులను కట్టబెట్టిందని ఆరోపించారు. ఇందులో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకున్నదని, తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా ఈ మీటర్లను వ్యతిరేకించిందని గుర్తు చేశారు. హైకోర్టులో పిటీషన్లు కూడా వేశారన్నారు. నేడు



తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

అదాని, షిర్డీ సాయి తదితర కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని, బిగించిన మీటర్లను తొలగించాలని వామపక్షాలు డిమాండ్ చేశాయి. విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు కె.మోహన రావు, బీజీకే మూర్తి, కె.శ్రీనివాస్, పి.తేజ, ఎం. మూర్తి, కె సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఉత్పత్తయిన పత్తినంతా
## కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ

- మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్.సవిత వెల్లడి
- పత్తిలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాల తొలగింపుతోనే అధిక ధర
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన కల్పించండి : మంత్రి సవిత ఆదేశం
- రాష్ట్ర రైతుల దగ్గర పంట కొనుగోలు చేస్తే సెస్ మినహాయింపుపై నిర్ణయం :
- జన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లకు స్పష్టంచేసిన మంత్రి అచ్చెన్న
- పత్తి రైతుకు అండగా ఉంటామన్న అచ్చెన్నాయుడు

అమరావతి,మహానాడు:

రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్. సవిత తెలిపారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని పత్తి స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టంచేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఎల్ కు, కేంద్రానికి లేఖరాయనున్నట్లు వెల్లడించారు.

బుధవారం సచివాలయంలో పత్తిలో వ్యర్థాల తొలగింపు, రైతులకు అధిక ధరలభ్యంపై జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లరు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత సమావేశమ య్యారు. పత్తిలో వ్యర్థాల వల్ల ధర తగ్గుముఖంపై రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత పవర్‌ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీనివల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి సేకరణ సమయంలో కాటన్ సంచులు వాడకం వల్ల ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పడే అవకాశం ఉండదన్నారు. ఇందుకు వ్యవసాయశాఖాధికారులు రైతుల్లో అవగాహన కల్పించాలని మంత్రి సవిత సూచించారు.



### వంద శాతం ఈ క్రాప్‌తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ క్రాప్ లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ క్రాప్‌లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలన ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టంచేశారు. అదే సమయంలో ఈ క్రాప్‌లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చునని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అంతిమంగా రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వెల్లడించారు.

పత్తి దిగుడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగంపై నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతుందన్నారు.

అంతిమంగా రైతులకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. జ్యూట్ సంచులు, కాటన్ సంచులు వినియోగంలోకి తీసుకురావాలని, రైతులను చైతన్యం చేసేందుకు అధికారులు, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లు యాజమాన్యాలు, సీసీఐ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పత్తి రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

పత్తి సాగులో అధిక ఉత్పత్తికి మేలైన వంగడాలు రూపొందించాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయం విద్యాలయం శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావన మూర్తి, వ్యవసాయాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

- సంఘటనపై విచారణ జరిపి సమగ్ర నివేదిక అందించాలి
- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి ఆదేశం

అమరావతి,మహానాడు:

నూజివీడు ట్రిపుల్ ఐటిలో చదువుతున్న విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతుండడంపై రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి స్పందించారు. ట్రిపుల్ ఐటి కళాశాల అధికారులతో మాట్లాడి అనారోగ్యానికి గల కారాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సంస్థలో చదువుతున్న విద్యార్థులు అందరికీ అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, అనారోగ్యానికి గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.విషయం తెలిసిన వెంటనే మంత్రి ట్రిపుల్ ఐటి రిజిస్ట్రార్ ఇతర అధికారులతో మాట్లాడి విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని, వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించవద్దని,ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనారోగ్యానికి గల కారణాలపై విచారణ జరిపి సమగ్ర




మైన నివేదికను తక్షణం అందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తక్షణం నూజివీడు ట్రిపుల్ ఐటికి వెళ్లి విద్యార్థులకు అందుతున్న వైద్యం, విద్యార్థులు అనారోగ్యానికి గురి కావడానికి గల కారణాల పై ఆరా తీయాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సెర్మిష్ట నూజివీడు ట్రిపుల్ ఐటికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. కళాశాలలో అపరిశుభ్రత లేకుండా చూడాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు.

**సాలూరుకు చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి చంద్రశేఖర్ అన్నక్యాంటీన్ కు 1 లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి చెక్కును అందజేయగా ఆయన అభినందించారు.**



6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024

# ఎమ్మెల్యే గళ్ళా మాధవి సుడిగాలి పర్యటన



**గుంటూరు, మహానాడు:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత 43వ డివిజన్ విద్యానగర్ 3/2 లో జరిగిన దేవస్థాన ప్రతిష్ఠలో పాల్గొన్నారు. అనంతరం 34వ డివిజన్ దేవాపురంలోని పోలేరమ్మ దేవస్థానంలో కొలుపులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ వద్ద శ్రీ భగవాన్ ధన్వంతరి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. 29వ డివిజన్ శ్మశాన వాటిక వద్ద రుద్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... మానవసేవే మాధవ సేవగా భావించి, నిస్వార్థంగా సేవలు అందిస్తున్న రుద్ర చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అభినందీయులన్నారు.

### త్వరలో అభివృద్ధి పనులకు శ్రీకారం

కొరిటెపాడు ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి గళ్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన కమిటీ వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలి కోరారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గ లో అతి పెద్ద ట్రాక్ ఇదే అని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరలో మొదలు పెట్టే విధంగా మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతానన్నారు.

# మాస్కోలోని 'ఫెస్టివల్ ఆఫ్ ఫ్యూచర్ పోర్టల్'లో ప్రసంగించేందుకు కేటీఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,మహానాడు:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు మరోసారి అరుదైన గౌరవం దక్కింది. రష్యాలోని మాస్కోలో Skolkovo.StartUp సంస్థ ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పాల్గొన్ని ప్రసంగించాలంటూ ఆయన ఆహ్వానం అందింది.

'ఫ్యూచరిస్టిక్' అనే అంశంపై భవిష్యత్‌లో ఉండే అవకాశాలు, వాటిని వినియోగించుకునే విధానాలపై 30 నిమిషాల పాటు మాట్లాడాలంటూ కేటీఆర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించటం విశేషం. రష్యా ప్రభుత్వం ఆధ్వర్యంలో 2024 సెప్టెంబర్ 5-7 వరకు 'ఫెస్టివల్ ఆఫ్ ది ఫ్యూచర్ పోర్టల్ 2030-2050'లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

తెలంగాణలో కొత్త ఆవిష్కరణాలను ప్రోత్సహించే విషయంలో మీరు చేసిన కృషి అద్భుతమంటూ ఆహ్వాన పత్రికలో Skolkovo ఫౌండేషన్ నిర్వాహకులు కేటీఆర్‌ను అభినందించారు. మీకు ఉన్న అనుభవాన్ని మాతో పంచుకునేందుకు మిమ్మల్ని ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంచుకున్నామని...మీ రాక మాకు ఎంతో గౌరవమంటూ ఆర్గనైజర్స్ పేర్కొనటం విశేషం.

ఈ కార్యక్రమం ద్వారా 2030-2050 ప్రముఖ శాస్త్రవేత్తలు, భవిష్యత్ శాస్త్రవేత్తలు, కళా రంగానికి చెందిన ప్రముఖులు ఇలా పలు రంగాల వారిని ఒక్క వేదికపై తీసుకొచ్చి రేపటి తరానికి ఒక వేదికను అందించటమే తమ ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.



ఈ సదస్సులో ఫ్యూచరాలజిస్టులు, ప్రపంచ స్థాయి మేధావులు, శాస్త్రవేత్తలు, టెక్నాలజీ రంగంలో దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు పాల్గొంటారు. భవిష్యత్‌లో మరింత మెరుగ్గా అవకాశాలను సృష్టించటం పై చర్చిస్తారు. ఈ వేదిక టెక్నాలజీ, ఆర్థిక రంగంలో ఉన్నతమైన అవకాశాలను కల్పించటానికి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

అంతేకాకుండా స్టార్టప్ ప్రాజెక్ట్‌లను సిద్ధం చేసిన విద్యార్థులు, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు సరైన అవకాశాలు కల్పించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని మాస్కో లోని స్టార్టప్ సంస్థ తెలిపింది.

# రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేదు. ఇక ప్రజలకా?

- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి మెరుగు నాగార్జున



**తాడేపల్లి,మహానాడు:** రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేకుండా పోయిందని, ఇక ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని మాజీ మంత్రి మెరుగు నాగార్జున ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో నారా వారి రెడ్‌బుక్ రాజ్యాంగం కొనసాగుతోందన్న ఆయన, సీఎం చంద్రబాబు దారుణంగా ఆటవిక పాలన చేస్తున్నారని ఆక్షేపించారు.

రాజకీయ కక్షతో పరిపాలన సాగుతోందని, యథేచ్ఛగా దాడులు, హత్యలు, ఆస్తుల విధ్వంసం జరుగుతున్నా.. ఏ మాత్రం పట్టించుకోని పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పూర్తిగా గౌరవం కోల్పోయిన పోలీసు వ్యవస్థ వల్ల వారి ధైర్యం, స్థైర్యం సమాధి అవుతున్నాయని, అందుకు మొత్తం బాధ్యత చంద్రబాబుదే అని మెరుగు నాగార్జున చెప్పారు.

రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని సంఘటలు చూస్తే.. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం ఎంతలా దిగజార్చిందో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్న ఆయన, చిలకలూరిపేట ఎమ్మెల్యే భార్య పుట్టిన రోజు సందర్భంగా సీఐలతో సహా పోలీసు సిబ్బంది అంతా వెళ్లి కేక్ కట్ కటింగ్లో పాల్గొన్న విషయాన్ని ఉదహరించారు.

తాడిపత్రిలో నిజాన్ని నిర్భయంగా చెప్పిన ఓ సీఐతో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి.. వీడియో కాల్‌లో క్షమాపణ చెప్పించారని, బాపట్ల జిల్లా భట్టిప్రోలులో ఓ టీడీపీ కార్యకర్త ఎస్ఐ చొక్కా పట్టుకున్నా.. అలాంటిదేం జరగలేదని ఏకంగా సీఎం చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటు అని అభివర్ణించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థ అత్యంత దారుణంగా నీరుగారి పోయిందనడానికి ఇవన్నీ నిదర్శనాలని స్పష్టం చేశారు.


తాము చెప్పినట్లు చేయకపోతే, పోలీసు అధికారులు నైతికత దెబ్బ తీసే విధంగా తన అనుకూల మీడియాలో అభూత కల్పనలతో కథనాలు రాయించి.. వాటిని చూపి ఒక పథకం ప్రకారం వారిపై వేటు వేసే దుర్మార్గమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతోందని, ఇంకా 16 మంది సీనియర్ ఐపీఎస్‌లకు బాధ్యతలు ఇవ్వకుండా పక్కన పెట్టారని మెరుగు నాగార్జున ఆగ్రహించారు.

నంద్యాల జిల్లా సీతారామాపురంలో వైయస్సార్సీపీ నేత సుబ్బారాయుడును టీడీపీ నాయకులు పోలీసుల సమక్షంలోనే నరికి చంపారని గుర్తు చేశారు. ఒకవైపు దాడులను అరికట్టకపోగా, మరోవైపు బాధితులపైనే తిరిగి కేసులు నమోదు చేస్తున్నారన్న మాజీ మంత్రి, వీటన్నింటికీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# దేశవ్యాప్తంగా పాస్‌పోర్టు సేవలు బంద్

**హైదరాబాద్, మహానాడు:** దేశవ్యాప్తంగా మూడు రోజులపాటు పాస్ పోర్ట్ సేవలు నిలిచిపోనున్నాయి. రేపు రాత్రి 8 గంటల నుంచి సెప్టెంబర్ 2 ఉదయం 6 గంటల వరకు పాస్ పోర్ట్ సర్వీసులు పనిచేయవని పాస్ పోర్ట్ సేవా సమితి పేర్కొంది. సాఫ్ట్వేర్ మెయిన్ టెనెన్స్ కోసం తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.ఆయా తేదీల్లో ఉన్న అపాయింట్మెంట్స్ ను ఇతర తేదీలకు సర్దుబాటు చేస్తామని తెలిపింది.









# మార్చి నాటికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- కుదప వద్ద శరవేగంగా జరుగుతున్న కృష్ణా జలాల ప్రాజెక్టు పనులు
- ఎ.కొండూరుతో పాటు మరో మూడు మండలాలలో నీటి శాంపిళ్లను పరీక్షిస్తాం
- అవసరమైన అన్ని ఆవాసాలకూ సురక్షిత కృష్ణా జలాలను సరఫరా చేస్తాం
- వ్యాధి ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- వ్యాధి బారిన పడిన వారికి పూర్తి వైద్య సహాయం అందిస్తాం
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

**రెడ్డిగూడెం,మహానాడు:** ఎ.కొండూరు పరిసర ప్రాంతాల గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించేందుకు రూ.50 కోట్లతో వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రానున్న మార్చి నాటికి పూర్తి స్థాయిలో త్రాగునీటిని సరఫరా చేసి కిడ్నీ వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు.

ఎ.కొండూరు పరిసర ప్రాంతాలలో కిడ్నీ వ్యాధిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల రూపాయలతో రెడ్డిగూడెం మండలం కుదప వద్ద జరుగుతున్న రక్షిత త్రాగునీటి రిజర్వాయర్ నిర్మాణ పనులను, బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.

రెడ్డిగూడెం మండలం కుదప గ్రామం వద్ద జరుగుతున్న రక్షిత తాగునీటి పథక నిర్మాణం పనులను పరిశీలించడంతో పాటు ఏ కొండూరు మండలంలోని డీప్లానగర్ తండాలో పర్యటించి తండావాసులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఏ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను, మందులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. సృజన ఎ. కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కుదప వద్ద నిర్మాణం జరుగుతున్న ఓవర్ హెడ్ రిజర్వాయర్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన గడువుకుముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓవర్‌హెడ్ రిజర్వాయర్ పనులు తుది దశకు చేరుకోగా



200 కిలోమీటర్ల మేర పైపుల్కెన్ల పనులలో ఇప్పటికే 30 కి.లో మీటర్లు పూర్తి కాగా మరో 70 కి.లో మీటర్ల పనులు చివరి దశలో ఉన్నాయని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డి.వి. రమణ కలెక్టర్‌కు వివరించారు.

సంప్ నుంచి కృష్ణా జలాలను శుద్ధి చేసి ఓవర్ హెడ్ రిజర్వాయర్‌కు పంపింగ్ చేస్తామని అక్కడ నుండి ఎ. కొండూరు మండలంలోని 38 కిడ్ని ప్రభావిత గ్రామాలు, తండాలకు పైపుల్కెన్లు, డిస్ట్రిబ్యూషన్ పైపుల్కెన్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని విల్కెనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన్నట్లు కలెక్టర్ తెలిపారు. దశాబ్ద కాలం నుండి ఎ.కొండూరు మండలోని గ్రామలతో పాటు సమీప గ్రామలలో ప్రజలు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలిపారు.

దీనికి కారణం ఆయా ప్రాంతాలలో భూగర్భ జలాల్లో లోహ మూలకాల శాతం ఎక్కువగా ఉండటం వలనని, నీటి పరీక్షలలో వెల్లడ్కెనదని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు భూగర్భ జలాలను తాగడానికి ఆరోగ్యానికి హనికరమనే ఉద్దేశంతో ప్రభుత్వం సురక్షిత కృష్ణా జలాలను అందించడమే సమస్యకు శాశ్వత పరిష్కారంగా భావించి 50 కోట్ల రూపాయల నిధులతో త్రాగునీటి ప్రాజెక్టును చేపట్టడం జరిగిందన్నారు. ఎ.కొండూరు మండలంలోని 38 ఆవాసాలకు పైపు ల్కెన్ ద్వారా రక్షిత మంచినీటిని అందించాలన్న బృహత్తర కార్యక్రమాన్ని రానున్న మార్చి నాటికి పూర్తి చేసి నీటిని సరఫరా చేయనున్నట్లు ఆమె తెలిపారు.

అప్పటి వరకు 38 ఆవాసాల పరిధిలో 56 పాయింట్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక సింటెక్స్ ట్యాంకుల ఏర్పాటు చేయడం జరిగిందని, ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు కృష్ణా జలాలను ట్యాంకులలో నింపి ప్రజలకు అందిస్తున్నామన్నారు. ట్యాంకులలో కృష్ణాజలాలు నింపడంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి పాయింట్ వద్ద స్థానిక గ్రామస్థులతో కమిటీని ఏర్పాటు చేసి నీటి సరఫరాని పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### పరిసర మండలాల్లోనూ పరీక్షలు చేస్తాం..

ఎ.కొండూరు మండలంతో పాటు సమీప రెడ్డిగూడెం, గంపలగూడెం, తిరువూరు మండలాలోని గ్రామాల్లో కూడా భూగర్భ జలాల నమూనాలను పరీక్షించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గంపలగూడెం మండలంలోని రెండు ఆవాసాల్లో నీటిని పరీక్షించగా తాగేందుకు సురక్షితం కాదని తెలిందన్నారు.

నాలుగు మండలాల పరిధిలో విస్తృతంగా పరీక్షలు నిర్వహించి, ఫలితాల ఆధారంగా ఏయే గ్రామాలకు సురక్షిత కృష్ణా జలాలను అందించాలో ఆ గ్రామాలన్నింటికీ కుళాయిల ద్వారా నీటిని అందించనున్నట్లు తెలిపారు. వచ్చే మే, జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని, ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సురక్షిత తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

### కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సమగ్ర సర్వే:

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారిని పూర్తిస్థాయిలో గుర్తించేందుకు ఎ.కొండూరు, గంపలగూడెం, రెడ్డిగూడెం, తిరువూరు మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వ్యాధి ప్రమాదకరంగా మారకుండా అవసరమైన మందులతో పాటు వైద్య సేవల పరంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఎ.కొండూరు పీహెచ్‌సీ పరిధిలో దాదాపు 216 మంది క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)తో బాధపడుతున్నారని, వీరిలో 25 మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని వైద్య సేవలను అందించాలని వైద్య అధికారులను ఆదేశించామని కలెక్టర్ సృజన తెలిపారు.

### డీప్లా నగర్ తండా వాసులతో కలెక్టర్ ముఖాముఖి

ట్యాంకర్ల త్వారా సరఫరా చేస్తున్న సురక్షిత శుద్ధి చేసిన త్రాగునీటిని మాత్రమే వినియోగించాలని, అవసరమైతే కాచిచల్లార్చిన నీటిని వినియోగించుకుని అనారోగ్య సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తండా వాసులకు సూచించారు.

పర్యటనలో కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ డీవీ రమణ, ఇన్‌చార్జ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, డ్వామా పిడి జె. సునీత డిపివో శ్రీనివాస్ యాదవ్ కృష్ణారావు పాలెం గ్రామ సర్పంచ్ పి.నాగమల్లేశ్వరి, ఇన్‌చార్జ్ యంపిడివో శ్రీ కృష్ణ పరమాత్మ, వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు ఉన్నారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024

# రోగులకు వరం... ఎన్టీఆర్ వైద్య సేవ పథకం

● **జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్**



**వినుకొండ, మహానాడు:**
ఎన్టీఆర్ వైద్య సేవ పథకం రోగులకు వరంలాంటిందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం వినుకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఎన్టీఆర్ వైద్య సేవ రోగుల వార్డులు, రికార్డులు తనిఖీ చేశారు. వైద్య సదుపాయాలపై రోగులను అడిగితెలుసుకున్నారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ వార్డులను పరిశీలించారు. ఉచితంగా భోజనం, మందులు, శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్‌లో వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ రజాక్, వైద్య మిత్ర మాచర్ల బుజ్జి, టీమ్ లీడర్ ప్రశాంతి రత్నం, డీఈఓ, సాగర్ హాస్పటల్ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## శ్రీ వాసవి తల్లి ఆత్మార్పణ దినోత్సవం

# 'అధికారికం'పై కృతజ్ఞతలు

**తాడికొండ, మహానాడు:**
ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం రాష్ట్రప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించటం అమ్మవారి త్యాగానికి గౌరవించడమేనని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఇండస్ట్రీ కమిటీ చైర్మన్ అండ్ తాడికొండ నియోజక వర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బుస్సెట్టి వెంకటేశ్వర రావు అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్యవైశ్యుల సెంటిమెంటును గౌరవించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. శ్రీ వాసవి మాత ఆశీస్సులు అందరికీ ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర అభివృద్ధి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ ఆనందసమయాన్ని ఆర్యవైశ్యులు అందరు కూడా పంచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు.

# కవిత బెయిల్‌పై కాంగ్రెస్, బీజేపీలది అనైతిక వాదన

● **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:**
కవిత బెయిల్‌పై కాంగ్రెస్, బీజేపీలది అనైతిక వాదన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. కవిత బెయిల్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల స్పందనపై నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పందించారు. వీళ్ళ రాజకీయం కోసం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల మీద, న్యాయవాదుల మీద బురద జల్లుతున్నారు.. ఢిల్లీ మద్యం పాలసీ విషయంలో కవిత మీద మోపిన అభియోగాలకు ఎలాంటి నైతికత లేదు... కేవలం రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు అది.. దేశంలో కొట్లాడుతున్న జాతీయ రాజకీయ పార్టీలు రాష్ట్రంలో ఒక్కటిగా పనిచేస్తున్నాయి. కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రకటనలు సిగ్గుచేటు.. కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ వ్యాఖ్యల విషయంలో స్పందించాలి. సిసోడియా బెయిల్, కేజ్రీవాల్ అరెస్ట్ విషయంలో నిందితులకు మద్దతు పలికిన కాంగ్రెస్ కవిత బెయిల్ విషయంలో నీచ రాజకీయాలు చేయడం దుర్మార్గం.



రెండు జాతీయ పార్టీలు రాష్ట్రంలో కుమ్మక్కయ్యాయి .. సిద్ధాంతాలు గాలికి వదిలేసి రాష్ట్రంలో అంటకాగుతున్నాయి. రేవంత్ విష యంలో కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించకపోవడం చూస్తుంటే ఆ పార్టీకి రేవంత్‌తో సంబంధాలు ఉన్నయా? లేవా? అన్న అనుమానాలు కలుగు తున్నాయి.

# 'పోలవరం' హామీ మరువలేనిది

● **ప్రధాని, కేంద్ర మంత్రులకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృతజ్ఞతలు**

**విజయవాడ, మహానాడు:**
జాతీయ ప్రాజెక్టు, ఆంధ్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో చెల్లించాల్సిన బకాయిలతో పాటుగా, అవసరమైన నిధులను సమకూర్చి ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభు త్వానికి ఎంతో ముఖ్యమైన పోలవరం ప్రాజెక్టుకు మేలు చేస్తున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన ఆవశ్యకతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేకమార్లు కేంద్ర ప్రభుత్వ పెద్దలను విన్నవించారని, కూటమి ఎంపీలు పార్లమెంట్‌లో ఈ ప్రాజెక్టు పూర్తి గురించి లేవనెత్తారని అన్నారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రానికి జలసిరులు కురిపించడానికే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.



# శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

**శ్రీశైలం, మహానాడు:** శ్రీశైలం జలాశయానికి భారీగా వరద వస్తోంది. అధికారులు జలాశయం 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఇన్ ఫ్లో 2,55,215 క్యూసెక్కులు.. ఔట్ ఫ్లో 1,53,149 క్యూసెక్కులుగా ఉందని, కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని వారు తెలిపారు.



## వ్యభిచార గృహం నుంచి

# పోలీసుల మామూలు

● **సస్పెండ్ చేసిన హైదరాబాద్ సీసీ శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:**
వ్యభిచార గృహం నుంచి మామూల వసూళ్ళకు పాల్పడ్డ పోలీసులు సస్పెండ్ అయ్యారు. మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుళ్ళు నామోదర్, నాగరాజు, సతీష్ లపై ఈ మేరకు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. హోం గార్డ్ రాజును పోలీసు శాఖకు చెందిన మోటారు ట్రాన్స్ పోర్ట్ కు పంపారు. ఇంజనీర్స్ కాలనీలోని రెయిన్ ఫ్యామిలీ సెలూన్ స్పాలో క్రాస్ మసాజ్ తో పాటు గుట్టుగా సాగే వ్యభిచార గృహం నుంచి వీరు నెలవారీ మామూళ్ళు వసూలు చేశారు. స్పా నుంచి లంచాలు వసూలు చేయడంతో పాటు అక్కడి యువతులతో ఖాకీలు తమ కామవాంఛ తీర్చుకున్నట్టు వ్యభిచార గృహ నిర్వహకులైన నిందితులు బాలరాజు, రజిత వెల్లడించారు. స్పా సెంటర్ లోకి ముగ్గురు కానిసేబుళ్లు, హోం గార్డ్ వెళ్ళొచ్చిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. ఆరోపణలన్నీ వాస్తవమేనని తేలడంతో ముగ్గురు కానిస్టేబుళ్ళపై సీపీ కఠిన చర్యలు తీసుకున్నారు.



# వన మహోత్సవాన్ని విజయవంతం చేస్తాం...

◆ **ఎమ్మెల్యే చదలవాడ**

**నరసరావుపేట, మహానాడు:**
నరసరావుపేటలో ఈ నెల 30 వ తేదీన నిర్వహించ తలపెట్టిన వన మహోత్సవాన్ని విజయవంతం చేసి చూపిస్తామని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు జేఎన్టీయూ వద్ద ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటనను దిగ్విజయం చేస్తామన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం కర్తవ్యంగా భావించినపుడే



మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని, ఆ మేరకు ప్రజలంతా పని చేయాలని కోరారు. గత ప్రభుత్వం పర్యావరణాన్ని నాశనం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ఎంతగా ప్రాధాన్యమిస్తుందో ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. గత పాలకులు పర్యావరణాన్ని నాశనం చేస్తే.. కూటమి అధికారంలోకి రాగానే పర్యావరణ పరిరక్షణ, ఆవశ్యకత గురించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అరవింద బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపాటి రాము, వేల్పుల సింహాద్రి యాదవ్, కడియాల రమేష్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, కూటమి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, బెల్లంకొండ అనిల్, అధికారులు పాల్గొన్నారు.

## పల్నాడులో లాజిస్టిక్ పార్క్

# శుభపరిణామం

◆ **ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

**పల్నాడు, మహానాడు:**
రాజధాని అభివృద్ధిలో భాగంగా పల్నాడు జిల్లాలో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేఖర్లతో మాట్లాడారు. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఇంకా.. ఆయన ఏమన్నారంటే.. ఔటర్ రింగ్ రోడ్డును అనుకుని ఉన్న పెదకూరపాడు, అమరావతి మండలాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో నియోజకవర్గానికి మౌలిక వసతులు సమకూరుతాయి. లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుతో ఇతర రంగాల పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుంది. నూతన పరిశ్రమల స్థాపనతో నియోజక వర్గ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పారిశ్రామికంగా తీర్చి దిద్దేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసేలా లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు అధికారులు వేగంగా పని చేయాలని కోరతున్నాం.





వినుకొండ పట్టణం జయకృష్ణ టవర్స్ వద్ద దివంగత యార్లగడ్డ శ్రీలక్ష్మి పెదకర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కల్యాణ్ ఈనెల 30న పల్నాడు జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా వారు హాజరుకానున్న వనం-మనం కార్యక్రమం ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పల్నాడు ఎస్పీ కంచి శ్రీనివాస రావు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఇతర అధికారులు.



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవిత,దివ్యాంగుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ వాసుదేవ రెడ్డి తదితర ప్రముఖులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును బుధవారం ఢిల్లీలోని బీఆర్ఎస్ ఆఫీసులో కలిసి కవిత విడుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

విజయవాడలో తన సహచర విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్నితో కార్యాలయం నందు సమావేశమైన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారథి, పట్టాభి. తదితరులు..






స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ వారి సిబ్బంది యొక్క డ్రెస్ కోడ్ మార్చినందుకుగాను డాక్టర్ త్రివిక్రమ్ వర్మ డిజి ఎస్.పి.ఎఫ్ మరియు బివి రామిరెడ్డి ఐజి ఎస్. పి. యఫ్. సమక్షంలో గౌరవనీయులైన హోమ్ మంత్రి వంగలపూడి అనిత వారితో కృతజ్ఞత సమావేశం సెక్రటేరియట్‌లో మేడం గారి చాంబర్ నందు ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో విజయవాడ జోన్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు, విజయవాడ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీ పి.వి.ఎస్.ఎన్.మల్లికార్జునరావు, సెక్రటేరియట్ సి.ఎస్.ఓ శ్రీ కె.కృష్ణమూర్తి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 29, ఆగస్టు 2024

## టమోటా రైతులకు సబ్సిడీలు ఇవ్వండి

- పందిరి పద్ధతిలో సాగే టమోటా రైతులకు ప్రధాన పరిష్కారం
- రేషన్ షాపుల్లో బఫర్‌ని జీరో చేయండి: పరిటాల సునీత
- జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కి ఎమ్మెల్యే సునీత వినతి
- జిల్లా ఎస్పీతో భేటీ.. లా అండ్ ఆర్డర్‌కి సహకరిస్తామన్న సునీత

**అనంతపురం,మహానాడు:**

టమోటా రైతులను ఆదుకోవాలంటే.. పందిరి పద్ధతిలో సాగుచేయడమే ప్రధాన పరిష్కారమని... ఇందు కోసం ప్రభుత్వం నుంచి సబ్సిడీలు ఇవ్వాలని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మను కలెక్టర్ గారి క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత కలిశారు. నియోజక వర్గంలోని పలు సమస్యలను సునీత వారికి వివరించారు. ఇందులో ముఖ్యంగా టమోటా రైతులు ఎదుర్కొంటున్న అంశాల గురించి.. ప్రస్తావించారు.

టమోటా ధరలు హెచ్చు తగ్గులు ఉండటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. ఇందుకు పరిష్కారంగా నిపుణులు



మూడు ప్రధానమైన సూచనలు చేస్తున్నట్టు చెప్పారు. మొదటిది సాహెూ వంటి రకాల విత్తనాన్ని సబ్సిడీపై అందించాలని.. అలాగే స్టేకింగ్ పద్ధతిలో టమోటా సాగు చేసేందుకు రాయితీలు ఇవ్వాలన్నారు. మరోవైపు మల్చింగ్ షీట్‌పై కూడారాయితీలు పెంచాలన్నారు. సాహెూ వంటి రకాలకు ఢిల్లీ, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో భారీ డిమాండ్ ఉందన్నారు.

కర్రల పద్ధతిలో టమోటా సాగు చేస్తే.. ఆరు నెలల పాటు పంట కాలం ఉంటుందని.. ధరలు హెచ్చు తగ్గులు ఉన్నా.. రైతులు తట్టుకుంటారన్నారు. కర్రలు, దారం సబ్సిడీపై ఇస్తే.. టమోటా రైతులకు చాలావరకు పరిష్కారం చూపినట్టువుతుందన్నారు. మరోవైపు గత వైసీపీ పాలనలో రేషన్ డీలర్లు బఫర్‌ని ఎక్కువగా చూపడం వలన.. ప్రస్తుతం తక్కువ రేషన్



డీలర్లకు అందుతోందన్నారు. దీని వలన పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. 70 నుంచి 90క్వింటాళ్ల వరకు కోత పడటం వలన పేదలకు రేషన్ అందడం లేదన్నారు.

అందుకే బఫర్‌ని జీరో చేసి బియ్యాన్ని డీలర్లకు ఇవ్వాలన్నారు. గతంలో జరిగిన రేషన్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాప్తాడు సమీపంలో పరిశ్రమలు నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వచ్చిన జాకీ లాంటి పరిశ్రమలను అప్పటి నాయకులు కమీషన్ల కోసం వెల్లగొట్టారన్నారు. ఇప్పుడు పరిశ్రమలు తీసుకొచ్చి.. ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

మరోవైపు అనంతపురం, రాప్తాడు, ఆత్మకూరు మండలాల త్రాగునీటి పథకం పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన పనులు నిలిచిపోయారన్నారు. బిల్లులు త్వరితగతిన చెల్లించి.. పథకం పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అంశాల మీద కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా అన్ని అంశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి.. పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు...

**జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఇటీవల ఎస్పీ ఛార్జ్ తీసుకున్న నేపథ్యంలో ఆమె ఎస్పీని జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు, ఇతర వాటి గురించి చర్చించారు. తమ ప్రాంతం ప్రశాంతంగా ఉండాలని.. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నా.. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఆమె చెప్పారు.

గతంలో నమోదు చేసిన అక్రమ కేసులు.. పోలీసుల ద్వారా ఇబ్బంది పెట్టిన అంశాలను కూడా సునీత ఎస్పీకి వివరించారు. పోలీసులు నిష్పక్షపాతంగా పని చేసి.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వీటిపై ఎస్పీ కూడా సానుకూలంగా స్పందించారు. ఎప్పుడు ఏ సమస్య ఉన్నా.. తన దృష్టికి తీసుకురావచ్చన్నారు.


## జర్నలిస్ట్ దత్తాత్రి సేవలు చిరస్మరణీయం

- టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్,మహానాడు:**

దాదాపు మూడు దశాబ్దాలు ఈనాడు పత్రికలో జర్న లిస్టుగా పనిచేసి, నిజాయితీకి మారుపేరుగా నిలిచి, మీడియా రంగానికి దత్తాత్రి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ కొనియాడారు. బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన దత్తాత్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఆయన హాజరై నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి, తోటి జర్నలిస్టులకు దత్తాత్రి స్ఫూర్తిగా నిలిచారని విరాహత్ తెలిపారు. దత్తాత్రి కుటుంబానికి మీడియా




అకాడమీ ద్వారా సహకారం అందించేందుకు తమ సంఘం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం రాష్ట్ర నాయకుడు బాలకృష్ణ, దత్తాత్రి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల తీవ్ర పోటీలో ఫాక్స్‌కాన్‌ను ఆంధ్రా పట్టేనా?

(ఏ.బాబు)

బీజింగ్ మరియు వాషింగ్టన్ డీసీ మధ్య భూభౌతిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో, ఫాక్స్‌కాన్ తన కార్యకలాపాలను చైనాకు వెలుపల విస్తరించే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా అది దేశంలో.. దక్షిణాది రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టడానికి వెతుకుతోంది.

ఫాక్స్‌కాన్‌ను ఆకర్షించడానికి తెలంగాణ, కర్ణాటక & ఆంధ్రప్రదేశ్‌లు భూస్థలాలను ఇస్తామన్నాయి. రాష్ట్రంలో "ఫెసిలిటీ సెంటర్" ఏర్పాటు చేయడానికి, ఫాక్స్‌కాన్ కంపెనీకి 2,000 ఎకరాల భూమిని ప్రభుత్వం ఆఫర్ ఇచ్చిందని తెలంగాణ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

"పారిశ్రామిక పార్క్" నిర్మాణం కోసం 2,500 ఎకరాల






భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆఫర్ ఇచ్చింది. "సప్లయర్ పార్క్" కోసం 300 ఎకరాల భూమిని కర్ణాటక అధికారులు ప్రకటించారు.

సింగపూర్ ఫాక్స్‌కాన్ ఇండియాలో వున్న ఫాక్స్‌కాన్ షేర్లన్ పెద్ద ఎత్తున కొన్నది. ఆ పెట్టుబడులతో ఇక్కడ ఫాక్స్‌కాన్ సిటీ నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది.

షిప్పింగ్ దృష్ట్యా చూస్తే.. ఆంధ్రాకు అవకాశాలు ఎక్కువ. అందులో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటున్న బాబు, చొరవ తీసుకొని ఇప్పటికే ఒక దఫా చర్చలు జరిపారు లోకేశ్.

గతంలో శ్రీ సిటీలో దానిని రప్పించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు బాబు అందించిన సహకారం అది మరవదు అని భావిస్తున్నా. ఈ తీవ్ర పోటీలో ఆంధ్రా ఫాక్స్‌కాన్‌ను ఒడిసిపడుట్టి, గత ఐదేళ్ల పెట్టుబడుల కరువు నుండి కొంత ఉపశమనం పొందుతుంది అని భావిస్తున్నా.

## ఏకలవ్య పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- కొడవలూరు పరిధిలోని ఈఎంఆర్ఎస్ పాఠశాలను పరిశీలించిన ఎంపీ
- ప్రతి తరగతి గదిని పరిశీలించిన ఎంపీ వేమిరెడ్డి
- పాఠశాలలో వసతులపై ఆరా.. పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి
- ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తామని హామీ

**కొడవలూరు,మహానాడు:**

కొడవలూరు గిరిజనాభివృద్ధికి ఎంతో ఊతమిచ్చే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ అన్నారు. బుధవారం కొడవలూరు మండలంలోని చంద్రశేఖర పురంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన పరిశీలించారు.

స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పాఠశాలకు చేరుకున్న ఎంపీకి స్థానిక నాయకులు, పాఠశాల ప్రిన్సిపల్ విశ్వప్రతాప్ శుక్లా, ట్రైబల్ వెల్ఫేర్ పీడీ పరిమళ, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో అన్ని ప్రాంతాలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశీలించి డోర్లు లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్‌ను అడిగి వివరాలు ఆరా తీశారు. అలాగే తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంపై



ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆరా తీశారు. అలాగే ప్రయోగశాలలను పరిశీలించి ఏమేం వసతులు ఉన్నాయి, ఏం ఏర్పాటు చేయాలన్న దానిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాంగణంలో నిర్మించిన విద్యార్థుల భోజన శాల ప్రారంభానికి నోచుకోకపోవడంపై ఆరా తీశారు.

భోజనశాలను త్వరలోనే ప్రారంభించి విద్యార్థుల ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఆగిపోయిన స్టేడియాన్ని పరిశీలించారు. బోధన, బోధనేతర సిబ్బంది నియామకంపై తప్పకుండా కేంద్ర గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పీడీ పరిమళ, తహసీల్దారు స్ఫూర్తి, పాఠశాల ప్రిన్సిపల్ విశ్వ ప్రతాప్, టీడీపీ ముఖ్య నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కొడవలూరు మండల టీడీపీ ముఖ్య నాయకులు, అధ్యాపక సిబ్బంది, గెస్ట్ ఫ్యాకల్టీ, అధ్యాపకేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ శీనయ్య, సభ్యులు పద్మ, చెంచుకృష్ణ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కృషి వల్లనే పోలవరంకు కేంద్రం నిధులు

- రివర్స్ టెండరింగ్ రద్దు నిర్ణయం అసంబద్ధం
- దాని వల్ల ప్రభుత్వ ఖజానాకు ఎంతో గండం
- గతంలో మాదిరిగా యథేచ్ఛగా నిధుల దుర్వినియోగం
- మాజీ మంత్రి అంబటి రాంబాబు



**గుంటూరు,మహానాడు:**

పోలవరం ప్రాజెక్టుకు చంద్రబాబు వల్లనే ప్రాజెక్టుకు ఈరోజు ఆ దుస్థితి నెలకొందని మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేశారు. నాడు సీఎంగా జగన్‌గారి కృషి వల్లనే పోలవరంకు కేంద్రం నిధులు ఇస్తోందన్న ఆయన, నిజానికి నాడు ఎన్నికల ముందు, ఆ నిధులు రాకుండా చంద్ర బాబు కుట్ర చేశారని వెల్లడించారు. పోలవరంకు కేంద్రం నిధులపై జగన్‌గారికి క్రెడిట్ రాకూడదన్న దురుద్దేశంతోనే చంద్రబాబు ఆ పని చేశారని, ఇప్పుడు అవే నిధులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనులపై చంద్రబాబు చెబుతున్నవన్నీ అసత్యాలనీ, అభూత కల్పనలని అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు.

పోలవరం మొదటి దశ అంటే 41.15 మీటర్ల నీటి నిల్వకు సంబంధించిన దశ కాగా, అది పూర్త్యైన తర్వాత రెండో దశకు వెళ్తారని గుర్తు చేసిన అంబటి రాంబాబు, అప్పుడు 45.72 మీటర్ల స్థాయిలో నీరు నిల్వ చేయొచ్చని తెలిపారు. ఆ మొదటిదశ పనుల పూర్తికి కేంద్రం నుంచి రావాల్సిన రూ.12,157 కోట్ల నిధుల కోసం నాటి సీఎం వైయస్ జగన్, అనేక సార్లు ప్రధానితో, అప్పటి జలశక్తి మంత్రితో చర్చించి, వారినిఒప్పించి విడుదలకు అంగీకరింపచేశారని వెల్లడించారు.

అంతేతప్ప, ఆ నిధుల విషయంలో చంద్రబాబు చేసిన కృషి ఏ మాత్రం లేదని చెప్పారు. పోలవరం పనులను మొదలు పెట్టిన వైయస్సార్ కాలువల పనులను వేగం చేసి, కుడి కాలువలో 90 శాతం పూర్తి చేశారని చెప్పారు. దాన్నే పట్టిసీమ పేరుతో మనం ఉపయోగించుకుంటున్నామని గుర్తు చేశారు.

నిజానికి పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన కేంద్రం, ఆ పనులు చేయాల్సి ఉన్నా.. కమిషన్ల కోసమే నాడు చంద్రబాబు ఆ పనులు తామే చేస్తామని తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా, 2013–14 రేట్ల ప్రకారం ప్రాజె క్టును పూర్తి చేస్తామని 2016లో చెప్పడం దారుణమని అన్నారు.

2013–14 స్టాండర్డ్ రేట్ల ప్రకారం నాడు ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.20,398 కోట్లు కాగా, అందులో రూ.4,730.71 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని.. దాంతో మిగిలిన రూ.15,668 కోట్లు ఇస్తామన్నా, అప్పటి సీఎం చంద్రబాబు ఒప్పుకున్నారన్న అంబటి.. అది ఎవరి కోసం చేశారని నిలదీశారు.

పోలవరం విషయంలో చంద్రబాబు చేసిన తప్పిదాలన్నింటినీ సవరిస్తూ.. పెరిగిన రేట్ల ప్రకారం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వాలని నాడు సీఎం వైయస్ జగన్ కేంద్రానికి నివేదించారని అంబటి రాంబాబు తెలిపారు. ప్రాజెక్టును మొత్తం పూర్తి చేయ దానికి రివైజ్డ్ రేట్లప్రకారం రూ.55,656 కోట్లు ఖర్చవుతుందని కేంద్రానికి మేం పంపితే.. అక్కడ టెక్నికల్ ఎస్టిమేషన్ కమిటీ చర్చించి రూ.47,725 కోట్లకు అనుమతి ఇచ్చారని చెప్పారు.

అలాగే ప్రాజెక్టు ఫస్ట్ స్టేజ్ పూర్తి చేయడానికి రూ.31,625 కోట్ల అంచనా వ్యయాన్ని కేంద్రానికి పంపితే, వాటిని సవరించిన కేంద్రం (కేంద్ర జలసంఘం) రూ.30,436 కోట్లకు ఆమోదం తెలిపిందన్నారు. ఇదంతా ఎన్నికల ముందే జరిగిందన్న ఆయన, ఆనాడు దాన్ని క్యాబినెట్ ముందు పెట్టకుండా చంద్రబాబు అడ్డుకున్నారని చెప్పారు. ఆ నిధులనే ఇప్పుడు కేంద్రం ఆమోదిస్తే.. అదంతా తన ఘనత అన్నట్లు చంద్రబాబు చెప్పుకుంటున్నారని అంబటి రాంబాబు ఆక్షేపించారు.

రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదని మాజీ మంత్రి అంబటి రాంబాబు తేల్చి చెప్పారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు గండి పడడమే కాకుండా, గతంలో మాదిరిగా పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం కూడా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ పనుల్లో అవినీతికి తావు లేకుండా దేశంలో ఎక్కడా లేని వ్యిధంగా రివర్స్ టెండరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని ఆయన వెల్లడించారు.

పోలవరం కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల ఇదంతా జరిగిందని చంద్రబాబు చెప్పడాన్ని తప్పు బట్టిన మాజీ మంత్రి, గతంలో నవయుగ కంటే ముందు స్టాల్‌స్టాయ్ ఉంటే దాన్ని ఎటువంటి టెండర్లు లేకుండా నామినేషన్ విధానంలో మార్చి నవయుగకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అది రామోజీ బంధువుల కంపెనీ అని అందరికీ తెలుసని చెప్పారు.

తమ ప్రభుత్వం వచ్చాక, పోలవరం పనులకు రివర్స్ టెండరింగ్‌కు వెళ్లడం వల్ల రూ.850 కోట్లు ఆదా అయ్యాయన్న ఆయన.. అదే ప్రాజెక్టు జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం నిర్మాణంలోనూ రూ.782 కోట్లు, లెఫ్ట్ కనెక్టివిటీ 65 ప్యాకేజీ పనుల్లో రూ.58.53 కోట్లు, సోమశిల కెనాల్ రెండోదశ పనుల్లో రూ.67.09 కోట్లు, వెలిగొండ రెండో టన్నెల్ పనుల్లో రూ.61.76 కోట్లు.. ఇలా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుల్లోనే రూ.2400 కోట్లు ఆదా అయ్యాయని తెలిపారు.

పేదల ఇళ్ల నిర్మాణంలో 12 రకాల సామాగ్రి సేకరణలో రివర్స్ టెండరింగ్ విధానం వల్ల రూ.5120 కోట్లు ఆదా కాగా, విద్యుత్ రంగానికి సంబంధించి 2021–22లో బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేయడం ద్వారా రూ.4925 కోట్లు, హంద్రీనీవా ప్రాజెక్టు రెండో దశలో అంతర్భాగమైన పుంగనూరు కాలువ విస్తరణ పనుల్లో రూ.44.15 కోట్లు ఆదా అయ్యాయని వివరించారు.

## తెలుగుదేశం పార్టీకి ధర్మవరం పెట్టని కోట

- ఇక్కడ ప్రతి కార్యకర్త ఒక సైనికుడు.. పరిటాల శ్రీరామ్
- వారికి అన్ని విధాలుగా పార్టీ న్యాయం చేస్తుంది
- ధర్మవరంలో పార్టీ కార్యాలయం ప్రారంభం సందర్భంగా శ్రీరామ్
- పండుగ వాతావరణంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

**ధర్మవరం,మహానాడు:**

ధర్మవరం అంటే.. తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట అని.. నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని గాంధీ సర్కిల్లో టీడీపీ కార్యాలయాన్ని ఆయన పునఃప్రారంభించారు. గతంలో ఇక్కడున్న పార్టీ కార్యాలయాన్ని పలు కారణాలతో మరో చోటికి మార్చారు. తాజాగా పాత భవనంలో పార్టీ కార్యకలాపాలు ప్రారంభించారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం క్యాడర్ కు శ్రీరామ్ దిశానిర్దేశం చేశారు. ఇక నుంచి పార్టీ మరింత బలోపేతం అయ్యే విధంగా మనం పని చేద్దామని పిలుపునిచ్చారు. మనం అధికారంలో ఉన్నప్పుడు మనపై బాధ్యత ఇంకా



ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రజలకు మనం అందించాల్సింది ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా పట్టణం నడిబొడ్డున పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు.

ధర్మవరం మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి బలమైన ప్రాంతమని.. పార్టీ ఎంత కష్టంలో ఉన్నా.. కార్యకర్తలు సైనికులుగా పని చేశారన్నారు. ముఖ్యంగా 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక్కడ పార్టీ చాలా సంక్షోభాన్ని చూసిందని.. మీ అందరి సహకారంతో మళ్లీ ఇక్కడ పూర్వ వైభవం తెచ్చామన్నారు. పార్టీ కోసం కష్ట పడ్డ ఏ ఒక్క కార్యకర్తని, నాయకున్ని మర్చిపోమని.. ప్రతి ఒక్కరికి తగిన విధంగా న్యాయం చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 29, ఆగస్టు 2024

# జన్వాడ ఫామ్ హౌస్ వద్ద మరోసారి అధికారుల సర్వే

హైదరాబాద్,

రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం జన్వాడ గ్రామంలోని ఫామ్ హౌస్ వద్ద రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సర్వే చేపట్టారు. ఆర్ఐ తేజ, మండల సర్వేయర్ సాయితేజ సహా ఇరిగేషన్ శాఖకు చెందిన ఆరుగురు సభ్యుల బృందం.. నక్ష, డీజీపీఎస్ యంత్రాలతో సర్వే చేస్తోంది. జన్వాడ ఫామ్స్ పక్క నుంచి ఫిరంగి నాలా (బుల్కాపూర్ కత్వా) ప్రవహిస్తోంది. నాలాలో ఫామ్హౌస్ ప్రహరీగోడ, గేటు నిర్మించారని ఆరోపణలున్నాయి. ద

జన్వాడ ఫామ్ హౌస్ ఎఫ్ఎఎల్ పరిధిలో ఉందన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు సర్వే నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.



## సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లు

# ఆగస్టు 31నే పంపిణీ

- సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం

అమరావతి,మహానాడు:



ప్రతి నెలా 1వ తేదీన " పేదల సేవలో" కార్యక్రమం క్రింద పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం

హైదరాబాద్, మహానాడు:

ఐదున్నర నెలల తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అపూర్వ స్వాగతం లభించింది. మంగళవారం జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్సీ కవిత.... బుధవారం మధ్యాహ్నం తన సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్, ఆమె భర్త అనిల్, కుమారుడు ఆదిత్య, ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్‌కు వచ్చారు. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు శంషాబాద్ విమానాశ్రయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. " కేసీఆర్ జిందాబాద్ ... బీఆర్ఎస్ జిందాబాద్... జై తెలంగాణ" నినాదాలు మార్మోగాయి. భారీ ర్యాలీతో బంజారాహిల్స్ లోని తన నివాసానికి చేరుకున్నారు. తన నివాసం వద్ద కార్యకర్తలు బాణాసంచ కాల్చి స్వాగతం పలికారు. తన నివాసం వద్ద కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. ఇంటికి చేరుకున్న ఎమ్మెల్సీ కవిత తన తల్లి శోభమ్మకు పాదాభి వందనం చేసి ఆత్మీయ ఆలింగనం చేశారు. ఈ క్రమంలో వారు భావోద్వేగానికి లోనయ్యారు. అదే సమయంలో తన సోదరుడు కేటీఆర్ కు ఎమ్మెల్సీ కవిత రాఖీ కట్టారు.



ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.... నిజం గెలిచిందని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కష్ట సమయంలో కేసీఆర్ కు, తనకు, తన కుటుంబానికి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి తప్పు చేయని తాను కడిగిన ముత్యంలా బయటికి వస్తాను అన్న విశ్వాసం మొదటి నుంచి తనకు ఉందని తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రజా క్షేత్రంలో తను కొట్లాడుతూనే ఉంటానని అన్నారు. "నేను ఏ తప్పూ చేయలేదు. ఎప్పటికైనా న్యాయం గెలిచి తీరుతుంది. నేను ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి ఏదో ఒక రోజు నిజమేంటనేది తెలుస్తుంది. ఆ రోజు వరకు నా పోరాటం ఆగదు. కేసీఆర్ నాయకత్వంలో పోరాడతా. ప్రజా క్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తా. ఇక నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటా. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటపడతా అనే నమ్మకం, విశ్వాసం రెండూ నాకు ఉన్నాయి." అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. తాను తెలంగాణకు, తన ఇంటికి రావడం సంతోషంగా ఉందని అన్నారు.

# తెలంగాణకు 31 కొత్త ఎఫ్ఎం రేడియో స్టేషన్లు

- ప్రాంతీయభాషకు ప్రోత్సాహం, కొత్త ఉపాధి అవకాశాలు
- దేశవ్యాప్తంగా 234 చోట్ల 730 కొత్త ప్రైవేటు ఎఫ్ఎం రేడియో ఛానల్స్
- ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్
- వెనుకబడిన ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు పెద్దపీట



న్యూఢిల్లీ,మహానాడు:

ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహాన్ని అందించడంతోపాటుగా, ఉపాధికల్పన పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రయివేట్ ఎఫ్ఎం రేడియో స్టేషన్ల మూడో దశలో భాగంగా దేశవ్యాప్తంగా 234 నగరాల్లో 730 రేడియో స్టేషన్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇందులో తెలంగాణ నుంచి 31 స్టేషన్లకు అవకాశం దక్కింది. బుధవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో.. ఈ మూడోదశ ప్రాజెక్టునకు ఆమోదముద్ర పడింది.

తెలంగాణలో ఆదిలాబాద్, కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాలతో (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్) పాటుగా.. కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మంచిర్యాల్, నల్గొండ, రామగుండం, సూర్యాపేట జిల్లాలకు మూడు రేడియో చానల్స్ చొప్పున ఇవ్వనుండగా నిజామాబాద్ జిల్లాకు 4 చానల్స్‌ను కేటాయించారు. ఇలాంటి చానల్స్ ఏర్పాటు కారణంగా ప్రాంతీయ భాషలు, స్థానిక యాసల్లో సృజనాత్మకమైన కంటెంట్‌ను ప్రజలకు అందించేందుకు వీలుంటుంది. దీంతోపాటుగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా క్షేత్రస్థాయి వరకు చేర్చేందుకు వీలు కలుగుతుంది.





# వైసీపీలోకి మారలేదని టీడీపీ కార్యకర్తల భూములు కబ్జా

- వ్యవసాయ పొలంలో మామిడి మొక్కలు పీకేసి ఆటో నగర్ పేరుతో రాత్రికి రాత్రే బోర్డులు
- బుగ్గనతో మాట్లాడాలంటూ తాహశీల్దార్ బ్రోకర్ పనులు
- వైసీపీ నేతల అండతో గుడిని కూల్చి భూమి కబ్జా
- భూమిని కబ్జాచేసి మహిళపై దాడి.. బాధితులు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

మంగళగిరి, మహానాడు:

అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం మూరేవాండ్ల పల్లె వైసీపీ నేత అండతో తాటిగుంటిపల్లె పంచాయతీ బర్నేపల్లిలో పూర్వకాలం నుండి ఉన్న అక్కదేవతల ఆలయాన్ని గుండ్లూరు వెంకట రమణ, ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం ఆక్రమించుకొని గుడిని జేసీబీతో కూలగొట్టారని.. గుడి కోనేరును దున్నేశారని.. వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు బుధవారం మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమంలో నేతలు మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, ఎమ్మెల్సీ అశోక్ బాబు, దూండి రాకేష్, స్వామిదాసులకు అర్జీలు అందించి వేడుకున్నారు. గుడిని కూల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన నేతలు సంబంధిత



అధికారులకు ఫోన్లు చేసి గ్రీవెన్స్ వచ్చిన ప్రజా సమస్యలను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

- 1995 నుండి టీడీపీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తోన్న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతం చర్లకు చెందిన మేకల నాగరాజును వైసీపీలోకి మారమంటే మారలేదని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆయన అనుచరులు కక్షగట్టి.. నాగరాజు తన వెంట తిరుగుతున్న మరికొందరి పొలాలు 4 ఎకరాల 26 సెంట్లు గుంజుకొని.. రాత్రికి రాత్రే తోటలో ఉన్న మాడి మొక్కలను పికేసి ఆటోనగర్ పేరుతో బోర్డు పెట్టారని.. ఇదేంటని ఎమ్మార్వోను అడిగితే బుగ్గన వద్దకు వెళ్లి కలవాలని చెప్పాడని.. వైసీపీ కండువా వేసుకోవాలని బెదిరించారని.. భూమిని లాక్కుని నేటికి పరిహారం ఇవ్వలేదని.. ప్రశ్నించినందుకు పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి జైలుకు పంపిస్తామని భయపెట్టారని నాగరాజు నేడు గ్రీవెన్స్‌లో మంత్రి ఫరూఖ్ ముందు వాపోయాడు. వెంటనే మంత్రి అక్కడి అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.
- తమ స్థలంలో అక్రమంగా ఫెన్సింగ్ రాళ్లు వేస్తుడటంపై ప్రశ్నించినందుకు ఒక మహిళనని కూడా చూడకుండా తనను దారుణంగా కొట్టారని.. డొక్కలో పొడుస్తూ పైటలాగేసి పిడిగుద్దులు గుద్దారని.. కర్రలతో కొట్టారని అడ్డుకోబోయిన తన భర్తను చంపడానికి చూశారని.. వారినుండి తప్పించుకుని 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశామని ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం చీమల పాడు పెద్ద తండా గ్రామానికి చెందిన జరబల కొండా భార్య జానకి నేడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. తమను కొట్టి చంపడానికి వచ్చి వారిపై కఠినచర్యలు తీసుకొవాలని తమ స్థలంలో ఫెన్సింగ్ రాళ్లు వేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
- తన భూమికి పట్టా పాసుపుస్తకం ఇవ్వాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని పిత్రార్జితంగా వచ్చిన భూమిని సర్వే చేసి పట్టా ఇవ్వమని అడిగితే.. మండల సర్వేయర్ శ్రీనివాసుల నాయక్ లంచం డిమాండ్ చేశాడని.. అన్నమయ్య జిల్లా వాయల్పాడు మండలం తాటి గుంటిపల్లికి చెందిన కృష్ణయ్య నేడు గ్రీవెన్స్‌లో నేతల ముందు మొరపెట్టుకున్నాడు. సమస్య విన్న నేతలు అర్జీని స్వీకరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు.

- గత ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధమైన నిర్ణయాలతో తాముతీవ్రంగా నష్టపోయామని.. ఏపీ సమగ్ర శిక్షా కాంట్రాక్టు & ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వైసీపీపై మండిపడ్డారు. సమ్మె సందర్భంగా కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచి మిగిలిన వారిని పట్టించుకోలేదన్నారు. జిల్లా మండల స్థాయి విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తోన్న డేటా ఎంట్రీ



ఆపరేటర్లు, మిస్ కోర్డినేటర్స్, మండల లెవల్ అకౌంటెంట్ లు, క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్లకు వేతనాలు పెంచలేదన్నారు. దయచేసి పెరిగిన నిత్యావసరాల దృష్ట్యా జీతాలు పెంచాలని వేడుకున్నారు. ఈపీఎఫ్, సమాజిక భద్రతా పథకాన్ని అమలు చేయాలని వేడుకున్నారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టులో ఖాళీ పోస్టులను భర్తి చేయాలన్నారు. డైలీ వేజ్ పద్ధతిలో పనిచేస్తోన్న ఏఎన్ఎం, అకౌంటెంట్, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచి రిటైర్ అవుతున్న ఉద్యోగులకు వన్ టైం రిటైర్మెంట్ అలవెన్స్ కింద రూ. పదిలక్షలు ఇవ్వాలని నేతలకు వినతి అందించారు.

- గత టీడీపీ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు అయితే దానికి రూ. 25,000 కట్టామని.. తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తమకు ఆ ఇంటిని నేటికి ఇవ్వలేదని.. దయచేసి తమకు కేటాయించిన



ఇంటిని తనకు ఇప్పించాలని అంతే కాకుండా తాను నడవలేని దివ్యాంగుడినని.. తనకు ఎటువంటి జీవనాధారము లేదని తనకు వికలాంగ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ బుడమేరుకు చెందిన మల్లు శ్రీరాములు నేడు గ్రీవెన్స్ లో వేడుకున్నాడు.



- చిత్తూరు జిల్లా కొండయ్య గారి పల్లి పంచాయతీ తట్టివారి పల్లి ప్రజలు గ్రీవెన్స్‌లో నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. తమ పల్లె ప్రజలకు శ్మశాన వాటిక లేకపోవడంతో.. ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు ఇబ్బందిగా మారిందని.. దయ ఉంచి తమ పల్లె ప్రజలకు శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని ఆ పల్లె ప్రజలు కోరారు.
- పల్నాడు జిల్లా మాచవరం మండలం రేకుల గడ్డ గ్రామానికి చెందిన పూజ వెంకయ్య విజ్ఞప్తి చేస్తూ.. పులిచింతల ప్రాజెక్ట్ భూసేకరణలో భాగంగా తమ భూమి ఎకరా 90 సెంట్లు తీసుకొని నేటికి పరిహారం ఇవ్వలేదని తాము నష్టపోయిన భూమికి పరిహారం ఇప్పించాలని వెంకయ్య నేడు గ్రీవెన్స్ లో వేడుకొన్నాడు.
- నంద్యాల జిల్లా రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన చాకలి రజినికాంత్ విజ్ఞప్తి చేస్తూ.. తన ఇంటిని తగిలేలా కరెంట్ వైర్లు వెళ్తున్నాయని.. దాని వలన వర్షం పడినప్పుడు ఇంటికి కరెంట్ పాస్ అవుతుందని.. కరెంట్ షాక్ కొట్టి తన పిల్లలకు చేతులు కాలాయని.. తన ఇంటిపై నుండి వెళ్తున్న వైర్లను పక్కకు మార్చాలని అతను గ్రీవెన్స్ వేడుకున్నాడు. అలాగే వారి ఊరికి ఆళ్లగడ్డ నుండి నంద్యాలకు వయా గాజులపల్లి మీదుగా మధ్యాహ్న సమయంలో బస్సు లేకపోవడంతో విద్యార్థులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని.. బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకున్నాడు.



- మినీ గోకులం పథకంలో అర్హులకు న్యాయం చేయాలని తాము చిన్నకారు రైతులమని గ్రామంలో పశువులు కాసుకుంటూ పాడిపై ఆధారపడి జీవిస్తున్నామని.. అర్హులమైన తమకు గోకులం పథకం వర్తింప చేయాలని పల్నాడు జిల్లా నూజెండ్ల మండలానికి చెందిన మాలేపాటి శివశంకరావు వేడుకున్నారు.
- తన తండ్రికి వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ లో షేక్ ఖాదర్ తండ్రి చిన ఖాశీం పేరు మీద తప్పుగా మార్చారని తప్పును సరిచేయాలని ఎన్ని సార్లు అధికారులు చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని.. అక్రమ పేరు మార్పును తొలగించి తమకు న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తుళ్లూరుకు చెందిన షేక్ అబ్దుల్లా నేడు గ్రీవెన్స్ లో మొరపెట్టుకున్నాడు.
- 2018లో శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, దివంగత అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద్ చేతులమీదుగా తెనాలి నియోజకవర్గం జగ్గిరెడ్డిగుంటపాలెం శివారులో దాదాపు 300 ప్లాట్లు ఇచ్చారని ఆ కాలనీకి టీడీపీ హయాంలో వీధిలైట్లు వేశారని అప్పటికి ఆ కాలనీకి ఎటువంటి పేరు పెట్టలేదని.. తరువాత వైసీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ సానుభూతి పరులు కాలనీల్లో రోడ్లు వేయిస్తామని చెప్పి వైఎస్సార్ కాలనీ అని పేరు పెట్టి రోడ్లు కూడా వేయించలేదని... వైఎస్సార్ పేరును తొలగించి నాదెండ్ల మనోహర్ కాలనీ లేదా శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కాలనీగా నామకరణం చేయాలని కాలనీవాసులు నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చారు.
- చేనేత పింఛన్‌లు, వికలాంగ పింఛన్‌లు, కాలేజీల్లో ఫీజుల సమస్యలు, ఉద్యోగాలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు ఇలా వందలాది అర్జీలు నేడు గ్రీవెన్స్‌కు పోటెత్తాయి. నేతలు సమస్యలు విని అర్జీదారులకు న్యాయం జరిగేలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

10
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 29, ఆగస్టు 2024

## ‘వక్ఫ్’పై ఎన్డీయే వ్యతిరేక శక్తులే గగ్గోలు!

◆ బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ



**విజయవాడ, మహానాడు:**
వక్ఫ్‌చట్టం వల్ల అన్యాయం జరుగుతుందని, ఈ బిల్లుని మద్దతు ఇవ్వకండి అంటూ కేవలం ఎన్డీయే వ్యతిరేక శక్తులే గగ్గోలు పెడుతున్నాయని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు పేద బలహీన ముస్లిమ్స్‌కు చెందాలని ప్రధాని మోదీ వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చారు. ముస్లిం అభ్యున్నతి కోసం వక్ఫ్ ఆస్తి పేద ముస్లిమ్స్‌కి చెందేలా చట్టం రూపొందించటం మంచి పరిణామం. వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం జరుగుతున్న నేపథ్యంలోనే ఈ చట్టం అమలులోకి తీసుకొచ్చారు. జన్‌ధన్ ఖాతా, ముద్ర యోజన, ఇలా మహిళల సంక్షేమ పథకాలలో ముస్లిమ్స్ మహిళలు లబ్ధి చేకూరుతోంది. ప్రధాని మోదీ తేనున్న ఈ చట్టంతో ప్రతి పేద ముస్లింకి వక్ఫ్ ఆస్తులు మీద హక్కు ఉంటుంది. ట్రిపుల్ తలాక్ చట్టం రద్దు తో ముస్లిం మహిళలకు కుటుంబ పెద్దగా నిలిచారు. జగన్ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి. గత జగన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ముస్లిమ్స్ కి ఈ ఆస్తులు అందని ద్రాక్ష చేశారు. గత ప్రభుత్వంలో పెత్తందారులు వక్ఫ్ ఆస్తులని పేదలకు చెందకుండా అవకతవకలక పాల్పడ్డారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రధాని మోదీ ముస్లిమ్స్ కి అండగా నిలుస్తున్నారు. దేశం కోసం, ప్రజల కోసం, దేశ అభ్యున్నతి కోసం నిరంతరం ప్రధాని మోదీ కష్ట పడుతున్నారు.

## అబద్ధాల పునాదులపై జగన్ రాజకీయం

(మొదటిపేజీ తరువాయి..)
అబద్ధాల పునాదులపై ప్రజా వ్యతిరేక రాజకీయాలకు పాల్పడుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన జగన్మోహన్ రెడ్డికి బుధవారం బహిరంగ లేఖ రాశారు.

ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మన రాష్ట్ర ప్రజల తీర్పు నుండి జగన్మోహన్ రెడ్డి సరైన పాఠాలు నేర్చుకున్నట్లు కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ‘సత్యదూరమైన అబద్ధాల’ పునాదిపై ఆధారపడి జగన్ తన బ్రాండ్ రాజకీయాలను కొనసాగిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తాను ఆరోగ్య రంగాన్ని సమూలంగా మార్చానని, ఇప్పుడు అవన్నీ రద్దు చేయబడుతున్నాయని ఆగస్టు 27న ‘ఎ’ వేదికపై జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తాజా అబద్ధాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు. గత సర్కారు ఆధ్వర్యంలోని 2019-24లో ఆంధ్రప్రదేశ్‌లో ‘ఆరోగ్య స్థితి’ని, ఆ కాలానికి సంబంధించిన కొన్ని వాస్తవాలను మంత్రి తన లేఖలో వివరించారు.

1. ఆగస్టు 27న రాష్ట్రంలో కాలానుగుణ వ్యాధులపై సమీక్ష సందర్భంగా, 2022 కంటే 2023లో మలేరియా వ్యాధి 250%కి పెరిగిందని, ఆ క్రెడిట్ జగన్ సర్కారుకే చెందుతుందనే విషయం వెల్లడైందన్నారు.

2. గిరిజన మరియు మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజలు గర్భిణిలు మరియు ఇతర జబ్బుపడిన వ్యక్తులను ఇప్పటికీ ‘డోలీల’లో తీసుకువెళ్లవలసి వస్తోందన్నారు. మీరు అటువంటి ప్రాంతాలలో కనెక్టివిటీని మెరుగుపరచలేదు సరికదా తగినంత సంఖ్యలో ఫీడర్ అంబులెన్స్‌లను కూడా ఏర్పాటు చేయకపోవటమే ఇందుకు కారణమని మంత్రి స్పష్టం చేశారు. 3. తమ ప్రభుత్వ హయాంలో ఒక కుటుంబానికి సంవత్సరానికి రూ.25 లక్షల మేర ‘ఆరోగ్యశ్రీ’ వ్యయాన్ని పెంచడానికి అనుమతించామని జగన్ పేర్కొన్నారు, కానీ వారి పాలనలో ఒక్క కుటుంబానికి కూడా ఆ ప్రయోజన్ని అందించలేకపోయారన్నారు.

4. ఈ సంవత్సరం జూన్‌లో పదవి నుండి వైదొలగుతున్నప్పుడు, జగన్ సర్కారు ఆరోగ్యశ్రీ బిల్లులను నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లించకుండానే దాదాపు రూ.2,000 కోట్లు పెండింగ్ పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిబద్ధత ఉంటే ఎందుకు అలా చేశారని మంత్రి నిలదీశారు.

5. సరైన నిర్వహణ లేకపోవడం వల్ల 104 మరియు 108 వాహనాల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆయన తెలిపారు. మీరు ప్రజలకు సరైన సేవలను అందించేందుకు బదులు అలాంటి కాంట్రాక్టులతో మీ సహచరులకు అనుకూలంగా లబ్ది చేకూర్చడంపై ఆసక్తి చూపడమే ఇందుకు కారణమని మంత్రి తన లేఖలో స్పష్టం చేశారు.

6. ఇటీవల జరిగిన మరో సమీక్షలో మన రాష్ట్రంలో 27% గర్భిణిలు రక్తహీనతతో బాధపడుతున్నారని వెల్లడైంది, అయితే 15-19 సంవత్సరాల వయస్సు గల కౌమార బాలికలలో 57% మంది రక్తహీనతతో బాధపడుతున్నారని కూడా వెల్లడైందని ఆయన వివరించారు. తన ప్రభుత్వ హయాంలో ఎపిలో మహిళల ఆరోగ్య పరిస్థితి గురించి జగన్ చెబుతున్న విషయాలకు ఇది విరుద్ధంగా ఉందన్నారు.

7. ఇటీవల మన రాష్ట్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో పరిస్థితిని సమీక్షించినప్పుడు, ప్రతి ఆసుపత్రి సూపరింటెండెంట్ వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మహాప్రస్థానం వాహనాలు తగిన సంఖ్యలో లేవని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. 2019-24లో మీ సమూలమైన మెరుగుదలకు ఇది నిదర్శనమా అని మంత్రి ప్రశ్నించారు.

8. ఆగస్ట్ 27న ‘ఎక్స్’లో జగన్ తన పోస్ట్‌లో, గత ఐదేళ్లలో ‘జీరో వేకెన్సీ’ పాలసీలో భాగంగా ఆరోగ్య రంగంలో 55,000 మందికి పైగా రిక్రూట్‌మెంట్ చేసినట్లు చెప్పుకొచ్చారు, తాను దీన్ని జాగ్రత్తగా పరిశీలించాననీ , వాస్తవానికి జగన్ సర్కారు హయాంలో దాదాపు 30,000 పోస్టులు మాత్రమే రిక్రూట్ చేశారన్నారు. జగన్ చెబుతున్న దానికి ఇది దరిదాపుల్లో కూడా లేదని వివరించారు.

9. ఇటీవలి సమీక్షా సమావేశంలో, రోగులకు సహాయపడే పురుషుల నర్సింగ్ ఆర్డర్‌లు (ఎంఎన్‌ఓలు), మహిళా నర్సింగ్ ఆర్డర్‌లు (ఎఫ్ఎన్‌ఓలు) లభ్యతలో భారీ కొరత, వీల్‌చైర్లు మరియు స్ట్రెచర్లను ఆపరేట్ చేయడానికి సిబ్బంది కొరత గురించి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్లు ఆందోళన వ్యక్తం చేశారన్నారు.

10. ప్రభుత్వ ఆసుపత్రులకు మంజూరైన మొత్తం 14,333 మంది వైద్యుల పోస్టులకు గాను, దాదాపు 4,000 మంది వైద్యుల కొరత ఉందని గ్రహించి తాను ఆశ్చర్యపోయానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన లేఖలో పేర్కొన్నారు. వివిధ స్థాయిలలో వైద్యులు మరియు మానవ వనరుల యొక్క భారీ లోటుతో, మీరు 2019-24లో ఆరోగ్య రంగాన్ని మార్చారని ఎలా చెప్పగలరని ఆయన జగన్మోహన్ రెడ్డిని నిలదీశారు. 11. గత ప్రభుత్వం వివిధ ప్రధాన ఆరోగ్య కార్యక్రమాల కోసం రాష్ట్రం నుండి అవసరమైన మ్యాచింగ్ గ్రాంట్‌లను ఇవ్వకపోవడంతో వందల కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మురిగిపోయాయన్నారు. ఆ మేరకు రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని మంత్రి వివరించారు.

12. రాష్ట్రంలో కొత్తగా 17 ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు గురించి జగన్ గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవాల్ని పరిశీలిస్తే అత్యంత దయనీయంగా వుందన్నారు. 2023-24లో 5 కొత్త మెడికల్ కాలేజీల మొదటి బ్యాచ్‌లో అడ్మిషన్లు జరిగాయనీ, ఇప్పుడు కూడా ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాల కొరత ఉందనీ తెలిపారు. ఫ్యాకల్టీ మరియు మౌలిక సదుపాయాలలో తీవ్రమైన కొరత కారణంగా పులివెందుల సహా 5 వైద్య కళాశాలల రెండవ బ్యాచ్‌లో అడ్మిషన్లను అనుమతించేందుకు అధ్యాపకుల లభ్యత మరియు అవసరమైన మౌలిక సదుపాయాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) నిరాకరించిందని మంత్రి గుర్తు చేశారు. కొత్త మెడికల్ కాలేజీలు ప్రారంభించాలనే ఆసక్తి ఉంటే ఇంత సేపు ఎందుకు నిద్రపోయారని ఆయన ప్రశ్నించారు. మీ ప్రభుత్వం గత ఏడాది కాలంగా చేసిన పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో తదుపరి పనులు నిలిపివేశారన్నారు. వాటిలో కొన్ని వర్క్‌సైట్‌ల నుండి తమ యంత్రాలను ఉపసంహరించుకోవడం కూడా ప్రారంభించాయన్నారు. ఏ ప్రభుత్వమైనా విద్యార్థుల ప్రయోజనాల కోసం మెడికల్ కాలేజీల ఏర్పాటుకు చూపాల్సిన సీరియస్ నెస్ ఇదేనా? అని ఆయన నిలదీశారు.

13. ఈ మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించినట్లు తమ సమీక్షలో వెల్లడైందనీ. ఇది నేరం కాదా అని మంత్రి ప్రశ్నించారు. వైద్య కళాశాలల ఏర్పాటు విషయంలో మీకు నిజాయితీ మరియు చిత్తశుద్ధి లేకపోవడాన్ని ఇది నిరూపిస్తోందన్నారు.

14. మీ లోపాలు , కమీషన్లు మరియు మీ వైఫల్యాలకు ప్రస్తుత ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయడం సబబు కాదని మంత్రి స్పష్టం చేశారు.

15. మరోవైపు, ఈ ప్రతిపాదిత 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు జగన్ తన తండ్రి పేరు పెట్టడం ద్వారా న్యాయమైన సూత్రాలు మరియు అన్నింటికంటే ముఖ్యంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని విమర్శించారు. ఈ ఉల్లంఘనను ఎలా సమర్థించుకుంటారని ఆయన నిలదీశారు? ప్రజా ధనాన్ని ఖర్చు పెట్టి మీ ఇంటి, తండ్రి పేరుతో ఈ విధమైన ప్రచారాన్ని మీరు ఎలా సమర్థిస్తారని ఆయన జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు.

రాష్ట్రంలో గాడి తప్పిన ప్రజారోగ్య నిర్వహణను మళ్లీ పట్టాలపైకి తీసుకురావడం ద్వారా గత ప్రభుత్వం మిగిల్చిన భయంకరమైన వారసత్వాన్ని రద్దు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డిఎ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ బహిరంగ లేఖ ద్వారా తాను తెలియజేయాలనుకుంటున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

ఈ ప్రక్షాళన ప్రయత్నంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త కళాశాలలకు సాధారణ పదాలలో జగన్మోహన్ రెడ్డి దివంగత తండ్రి పేరును తొలగించి ‘ప్రభుత్వ వైద్య కళాశాలలు’గా పేరు మార్చాలని నిర్ణయించిందని తెలిపారు.

2019-24లో ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య స్థితి గురించి జగన్ వ్యాఖ్యలు, వాస్తవికత మధ్య అంతరాన్ని హైలైట్ చేయడానికి ఇవి కొన్ని దృష్టాంతాలు మాత్రమేనని మంత్రి స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలించిన ఆ ఐదేళ్లు ఏపీ చరిత్రలో ‘ప్రతి సంస్థ, వ్యవస్థ విధ్వంసంతో కూడిన చీకటి యుగంగా నిలిచిపోతాయన్నారు. జగన్ సర్కారు వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు తమ వంతుగా దృఢమైన ప్రయత్నాలు చేయాల్సి ఉంటుందనీ, అందుకు తాము కట్టుబడి ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు.

జగన్మోహన్ రెడ్డి అక్రమంగా సంపాదించిన డబ్బుతో దక్షిణ భారతదేశం అంతటా భారీ రాజభవనాలు నిర్మించారు కానీ, అబద్ధాల ఆధారంగా రాజకీయ కోటలు నిర్మించలేరని మంత్రి వ్యాఖ్యానించారు. వాస్తవికమైన జీవితం మరియు రాజకీయాల కోసం మీ హృదయం మరియు మనస్సు మారాలని తాను కోరుకుంటున్నానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తన లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్రానికి ప్రయోజనం కలిగించేలా అలైన్‌మెంట్ ఉండాలి

◆ రేడియల్ రోడ్లకు భూ సమీకరణ వేగవంతం చేయండి
◆ డ్రై పోర్ట్.. బందరు-కాకినాడ పోర్టుల అనుసంధానంపై అధ్యయనం చేయండి
◆ అటవీ ప్రాంతాల్లో నైట్ సఫారీలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి
◆ ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:**
రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నూతనంగా ఏర్పడనున్న ఫోర్త్ సిటీలో నెలకొల్పనున్న పరిశ్రమలు, వాటిలో పని చేసే అధికారులు, సిబ్బందికి వారి కుటుంబాలకు విద్యా, వైద్య, ఇతర వసతులు అందుబాటులో ఉండేలా అలైన్‌మెంట్ ఉండాలని సూచించారు.

జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, రేడియల్ రోడ్ల నిర్మాణం, డ్రైపోర్ట్‌ను సీ పోర్ట్‌కు అనుసంధానించే గ్రీన్ ఫీల్డ్ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. గత వారం జరిగిన సమీక్షలో ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు.

దానికి అనుగుణంగా అధికారులు అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేశారు. అందులో కొన్ని తేడాలు ఉండడంతో మరిన్ని మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. ఆ మార్పులకు అనుగుణంగా అలైన్‌మెంట్ మార్చాలని... అది ఫైనల్ అయిపోతే తర్వాత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

### సానుభూతితో వ్యవహరించండి..

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్ల ప్రగతిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రతిపాదిత రేడియల్ రోడ్ల ప్రాంతంలో ముందుగానే భూ సమీకరణ, భూ సేకరణ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏ రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు భూ సేకరణ చేసేటప్పుడు మానవీయ కోణంతో ఆలోచించాలని, భూ నిర్వాసితులతో సానుభూతితో వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

సాధ్యమైనంత ఎక్కువ పరిహారం ఇవ్వడంతో పాటు ప్రభుత్వపరంగా అదనంగా ఏవిధమైన సహాయం చేయగలమో చూసి అలా చేయాలన్నారు.

డ్రైపోర్ట్ నిర్మాణం విషయంలో మచిలీపట్నం, కాకినాడ రేవులను పరిగణనలోకి తీసుకోవాలని, దూరంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ మార్గానికి సుముఖంగా ఉంది, తెలంగాణ ప్రయోజనాలకు ఏరకంగా మేలు జరుగుతుందనే విషయం ప్రాధాన్యతలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇవన్నీ అధ్యయనం చేశాకే గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఈ సందర్భంగా ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. రైలు, జల మార్గంతో కూడిన ఇన్‌ల్యాండ్ వాటర్ వే లకు కేంద్రం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు తెలపగా.. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడైనా అలాంటిది ఉందా...? సక్సెస్‌రేట్ ఎలా ఉంది.. ప్రతిపాదన లేనా... వాస్తవ రూపం దాల్చే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా తనకు నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఓఆర్ఆర్ -ఆర్ఆర్ఆర్ మధ్య రావిర్యాల నుంచి అమన్‌గల్ వరకు నిర్మించనున్న రహదారిలో మూడు చోట్ల ఉన్న అటవీ ప్రాంతాలను నైట్ సఫారీలుగా మార్చే అంశంపై కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ విమానాశ్రయం, నగరం, అటవీ ప్రాంతం సమీపంలోనే ఉండడం అరుదని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

బెంగళూర్‌లో జిందాల్ నేచర్ కేర్ పెట్టారని, మనకు ఉన్న అటవీ ప్రాంతం, అనుకూలతలు తెలియజేస్తే అటువంటివి ఎన్నో వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఫోర్త్ సిటీలోని పరిశ్రమలకు అటవీ ప్రాంతాలను అనుసంధానిస్తే అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందంటూ అమెరికాలో యాపిల్ పరిశ్రమ అక్కడ యాపిల్ తోటలోనే ఉన్న అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాచకొండ పరిధిలోని లోయలు... ప్రకృతి సౌందర్యం సినీ పరిశ్రమను ఆకర్షించ డానికి ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఫోర్త్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సమీకరణ, భూ సేకరణ విషయంలో అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలని, ఫలితాలే లక్ష్యంగా పని తీరు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి సమీక్షకు ప్రగతి కనపడాలని అలా లేకుంటే కఠినచర్యలు తీసుకోవడానికి వెనుకాడనని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, పీసీసీఎఫ్ డొబ్రియల్, టీజీఐసీసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## గీత దాటితే వేటు తప్పదు

◆ కొందరు ఎమ్మెల్యేల వల్ల చెడ్డపేరు
◆ ఇటుక ఇటుక పేర్చి అధికారంలోకి వచ్చాం
◆ పార్టీకి నష్టం వస్తే సహించను
◆ వారిని పిలిచి మాట్లాడతా
◆ నెలలో నామినేటెడ్ పదవుల శుభవార్త
◆ క్యాబినెట్ విషయాలు లీక్ చేయవద్దు
◆ మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు
◆ క్యాబినెట్ భేటీలో చంద్రబాబు



**(సుబ్బు)**
“కొందరు ఎమ్మెల్యేల తీరు వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తోంది. వారి ప్రవర్తనపై మీడియాలో చెడ్డగా వస్తోంది. అలాంటి వారు తీరు మార్చుకోకపోతే చర్య తప్పదు. మీరు కూడా బాధ్యత తీసుకుని, ఇలాంటి విషయాల్లో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలను అప్రమత్తం చేయాలి. క్యాబినెట్‌లో జరిగే చర్చలను బయటకు చెప్పవద్దు” అని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు.

బుధవారం జరిగిన క్యాబినెట్ భేటీలో, కట్టుదాటుతున్న కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాలో వస్తున్న కథనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యాఖ్యలు చేశారు.

విశ్వసనీయ సమాచారం ప్రకారం.. అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా వ్యవహరిస్తూ, పార్టీకి అప్రతిష్ఠ తీసుకురావడంపై బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘మనం ఐదేళ్లపాటు కష్టపడి ఒక్కో ఇటుక పేర్చుకుంటూ అధికారంలోకి వచ్చాం. ప్రజలు మనపై ఎన్నో అంచనాలు, ఆశలు పెట్టుకున్నారు. మనం గత ప్రభుత్వంలో మాదిరిగా వ్యవహరించకూడదు. ఇలాంటి పనులు చేస్తే పార్టీకి చెడ్డపేరు వస్తుంది కదా?

మీరు కూడా వీటిపై దృష్టి సారించి, ఎమ్మెల్యేలతో మాట్లాడండి. నేను కూడా అలాంటి వారిని పిలిచి మాట్లాడతా. పద్ధతి మార్చుకోమని హెచ్చరిస్తా. పార్టీకి నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు. మితిమీరి వ్యవహరిస్తే వేటు తప్పదు. పార్టీకి అప్రతిష్ట తెచ్చే పనులను నేను అనుమతించను. నా నివేదికలు నాకున్నాయి. దాని ప్రకారమే వ్యవహరిస్తా. ఐదేళ్లు మనం పడ్డ కష్టం ఇలాంటి పనులతో కొట్టుకుపోవడాన్ని నేను సహించను.

మీడియాలో వార్తలు చూడండి. దాని వల్ల మనందరికీ చెడ్డపేరు వస్తుంది. కుటుంబసభ్యులను కంట్రోల్‌లో పెట్టాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే. మీరంతా బాధ్యత తీసుకుని మీ జిల్లాలో ఎమ్మెల్యేలను గైడ్ చేయండి. ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలతోపాటు.. మీపైనా ఉంది. ఎందుకంటే మనం చేసే మంచిపనులన్నీ పోయి, ఇలాంటివి హైలెట్ అవుతుంటాయి. మీ వంద రోజుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్టు ఇస్తాం. జనసేన మంత్రుల రిపోర్టులు పవన్ కల్యాణ్ ఇస్తారు. నెలరోజుల్లోగా నామినేటెడ్ పోస్టులపై శుభవార్త వింటారు.

## మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం

(మొదటిపేజీ తరువాయి..)
పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారు. ప్రజా ప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకం. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిది. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదు.

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం ఒక లోటుగా కనిపించింది. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదు. సచివాలయం లోపల తెలంగాణ తల్లివిగ్రహం ఏర్పాటు చేస్తామని మేం గతంలోనే ప్రకటించాం. కన్నతల్లిని తపించేలా, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి ఉండాలన్నది మా అభిమతం. విగ్రహం రూపొందించే బాధ్యతను జేఎన్ టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించాం. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోబోతున్నాం.

తెలంగాణ ప్రజలకు డిసెంబర్ 9 ఒక పండుగ రోజు. వేలాది మందితో పెద్ద ఎత్తున విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తాం. ఇది అరుదైన అవకాశం. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నా.

11
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 29, ఆగస్టు 2024



## జగ్గయ్యపేట డిపోలో ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు ప్రారంభం

**జగ్గయ్యపేట, మహానాడు:**
జగ్గయ్య పేట - విజయవాడ ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా పేట ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే డిపో అధికారులకు, జగ్గయ్యపేట బస్ స్టేషన్ ఆవరణంలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ట్రాఫిక్ సిబ్బందికి అవసరమైన మధ్యాహ్న భోజన విరామ గది ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు.

# పోలవరానికి నిధులు కేటాయించిన కేంద్రానికి కృతజ్ఞతలు

**అమరావతి,మహానాడు:**
పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడమే కాకుండా ప్రాజెక్టు నిర్మాణానికి నిర్ధిష్టమైన క్యాలెండర్ ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు. దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతా రామన్, జలవనరుల శాఖా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

2027 మార్చి నాటిని ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఆ ప్రకారమే ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు సచివాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ కారిడార్ కు నిధులు కేటాయించింది. నిరాశ, నిస్పృహలో ఉన్న రాష్ట్రానికి ఇదొక భరోసాగా ఉంటుంది.

పోలవరం ఫేజ్-1కు రూ.30,436.95 కోట్లు ఖర్చు అవుతుంది. పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడానికి ముందు రాష్ట్ర తరపున రూ.4,730.71 కోట్లు ఖర్చు చేశాం. దాన్ని రాష్ట్ర వాటాగా పరిగణించి మిగిలిన నిధులు కేంద్రం ఇచ్చేలా నిర్ణయించుకున్నాం. కేంద్రం నుండి రూ.25,706 కోట్లు మొత్తంగా రావాల్సి ఉంది. అందులో రూ.15,146 కోట్లు విడుదల చేశారు.


భూ సేకరణ, పరిహారానికి రూ.1,095 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. మిగిలిన రూ.12,127 కోట్లు ఇవ్వడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఆ నిధుల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6 వేల కోట్లు, 2025-26 మధ్య రూ.6,157 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. దక్షిణ భారతదేశంలో తాగు, సాగునీటికి ఇబ్బందులు ఉన్నాయి.

ఏపీకి గోదావరి, కృష్ణా నదులు ఉన్నాయి. ధవళేశ్వరం కంటే పోలవరం ప్రాజెక్టు ముందే పూర్తికావాల్సి ఉంది. కానీ రాజశేఖర్ రెడ్డి కాంట్రాక్టులను మార్చి 2009 వరకూ పని చేయనీకుండా అడ్డుపడ్డారు. కానీ 2014లో విభజన తర్వాత ప్రాజెక్టు ముందుకెళ్లాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని, అవి కలిపిన తర్వాతే ప్రమాణస్వీకారం చేస్తానని చెప్తే అప్పుడు కేంద్ర కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. 28 సార్లు పోలవరం క్షేత్రస్థాయికి వెళ్లి పనులు పరిశీలించా, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించా.

పోలవరంను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని పనిగా పెట్టుకుని 72 శాతం పూర్తి చేశాం. టీడీపీ హయాంలో ఐదేళ్లలో రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. ఒకే రోజున 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించాం. డయాఫ్రం వాల్ ను 414 రోజుల్లో పూర్తి చేశాం. నిర్వాసితుల కోసం 4,114 కోట్లు ఖర్చు చేశాం. మేం ఖర్చు పెట్టిన వాటిల్లో నుండి కేంద్రం రూ.4,998 రీయింబర్స్ చేసింది. 2019లో ప్రభుత్వం మారాక పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహం పట్టుకుంది.

కానీ విలువ తెలియని వ్యక్తులు వస్తే ఏం జరుగుతుందో అదే జరిగింది. ప్రమాణస్వీకారం చేసిన తొలిరోజునే పనులు నిలిపేయాలని ఆదేశాలు ఇచ్చారు. నేను ప్రమాణస్వీకారం చేయాలంటే 7 మండలాలు ఏపీలో కలపాలని కేంద్రం ప్రతిపాదన పెట్టా. అది నా దూరదృష్టి. పోలవరంలో కాంట్రాక్టు సంస్థ ఉండటానికి వీళ్లేదని పంపించేశారు.

ప్రాజెక్టును అనాథగా మార్చారు. దీన్ని అహంబావం అనుకోవాలో, పిచ్చా అనుకోవాలా అర్థం కాలేదు. రివర్స్ టెండరింగ్ అంటూ పైశాచిక ఆనందాన్ని పొందారు. 2019 మే నెల నుండి 2020 అక్టోబర్ నెల వరకు గాలికొదిలేశారు. టీడీపీ హయాంలో కొనసాగిన విధంగా పనులు సాగి ఉంటే, కాంట్రాక్టర్ ను మార్చకుండా పనులు కొనసాగించి ఉంటే 2021కే ప్రాజెక్టు పూర్తయ్యేది. కానీ నిర్లక్ష్యం చేయడంతో కాఫర్ డ్యాం, డయాఫ్రంవాల్ కొట్టుకుపోవడంతో నష్టం వాటిల్లింది.



## సరైన వ్యక్తికి.. సరైన స్థానం కల్పిస్తాం

'నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తాం. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిత గుర్తింపు ఉంటుంది. సరైన వ్యక్తికి సరైన హెదా కట్టబెడతాం..ఇందులో ఎలాంటి అనుమా నాలకు తావులేదు. పార్టీ కోసం కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేశారు. ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటన్నింటినీ పార్టీ గుర్తిస్తుంది. గత పాలకులు చేసిన దుర్మార్గాలను సరిదిద్ది పాలన గాడిన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పదంలో నడిపిస్తాం.

పార్టీ అధికారంలోకి వచ్చే రెండు నెలలు గడిచింది. ప్రజ ల్లోనూ పార్టీ కార్యకర్తల్లోనూ ఆకాంక్షలు ఎన్నో ఉన్నాయి.. వారి ఆశలు ప్రతిఫలించేలా, వారి ఆకాంక్షలు ప్రతిభిం బించేలా పదవుల పంపిణీ ఉంటుంది. మిత్ర పక్షాలతో చర్చించి పదవుల పంప కంలో మిత్రధర్మం పాటించాల్సి ఉంది.' అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.4,167 కోట్లు మాత్రమే ప్రాజెక్టుకు ఖర్చు చేసింది. మేము ఖర్చు చేసిన దానికి కేంద్రం బకాయిల కింద రూ.8,382 కోట్లు ఇస్తే...వాటిల్లో రూ.3,345 కోట్లు కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా గత పాలకులు దారి మళ్లించారు. ఇది ఎంత బాధ్యతారాహిత్యమో, నిర్లక్ష్యమో అర్థ మవుతోంది.' అని సీఎం అన్నారు.

### కేంద్రం చెప్పినా గత పాలకులు వినలేదు

"కాంట్రాక్టర్లను మార్చొద్దని ఆనాడే కేంద్రం రెండు సార్లు హెచ్చరించింది. పోలవరం ప్రాజెక్ట అథారిటీ చైర్మన్ లేఖ రాసినా గత ప్రభుత్వం వినలేదు. హైదరాబాద్ ఐఐటీ ప్రతినిధులు వచ్చి ప్రాజెక్టు పరిస్థితిపై రీసెర్చ్ చేశారు. వారితో కూడా అడ్డమైన ఆర్గ్యుమెంట్లు చేశారు. 2014-19 మధ్య సీడబ్ల్యూసీ, కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం, ఇంజనీర్లంతా ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయాలు తీసుకుని పనులు చేపడితే...ప్రాజెక్టు ఆలస్యంపై హైదరాబాద్ ఐఐటీ వారికి కూడా తప్పుడు సమాచారం ఇచ్చారు.

కానీ ఒక వ్యక్తి దుర్మార్గ చర్యలు, అవగాహన లోపం వల్ల జాతికి ఎంత నష్టం జరుగుతుందో పోలవరం ప్రాజెక్టు ఉదాహరణ. కేంద్రంలో మళ్లీ ఎన్డీయే వచ్చింది...రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడంతో రాష్ట్రానికి సాయం అందించేందుకు ముందుకు వచ్చింది. దీంతో పూర్తి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తవుతుందన్న నమ్మకం ప్రజల్లో కలిగింది. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవంరకు మళ్లీ జీవం పోశాం.' అని సీఎం పేర్కొన్నారు.

### కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక ఇండస్ట్రియల్ పార్కులతో లక్ష ఉద్యోగాలు

'దేశంలోని 12 ప్రాంతాల్లో పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో ఏపీకి 3 కారిడార్లు వచ్చాయి. విశాఖ-చెన్నై, బెంగళూరు-చెన్నై, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఏపీకి వచ్చాయి. ఈ 3 కారిడార్లలో రూ.28,602 కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం ముందు కొచ్చింది. దీని ముఖ్య ఉద్దేశం ఉద్యోగ, ఉపాధి కల్పన.

కడప, కర్నూలు జిల్లాల్లో ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధికి కేంద్రం నిదులు కేటాయిస్తూ ప్రకటించడం సంతోషదాయకం. కడప జిల్లాలోని కొప్పర్తిలో 2,590 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ద్వారా రూ.2,137 కోట్లు పెట్టుబడులు వచ్చి 54 వేల మందికి ఉపాధి లభిస్తుంది. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లులో 2,600 ఎకరాల్లో హబ్ ఏర్పాటు కానుంది. ఇక్కడ రూ.2,746 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తే రూ.12 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. తద్వారా 45 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

కృష్ణపట్నంలో కూడా హబ్ కు అనుమతి వచ్చింది. దీనికి రూ.18 వందల కోట్లు ఖర్చు చేస్తాం. త్వరలో నక్కపల్లిలో ఫార్మాహబ్ కు టెండర్లు పిలుస్తాం. రాష్ట్రంలో వివిధ సంస్థలు, ప్రాజెక్టులు మళ్లీ ముందుకు కదిలే పరిస్థితి వచ్చింది. దీనికి సహకరిస్తున్న కేంద్రానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇవన్నీ పూర్తి చేసుకుంటే ఎకానమీ గ్రోత్ తో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయి. కానీ గతంలో సర్వనాశనం చేసి, ఇప్పుడు మళ్లీ నిధుల రాక మా ఘనత అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సీమను సస్యశ్యామలం చేస్తాం

'పోలవరం ప్రాజెక్టు ఆలస్యం అయ్యేకొద్దీ నిర్మాణ వ్యయం పెరుగుతుంది. వైసీపీ ప్రభుత్వం గోదావరిలో ముంచిన పోలవరాన్ని పైకి తెచ్చాం...ట్రాక్ లో పెట్టాం. ఫేజ్-1 2027 మార్చి నాటికి పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా విశాఖ వరకూ నీళ్లు ఇవ్వొచ్చు. పట్టిసీమ, పురుషోత్తపట్నంను గత ఐదేళ్లు వినియోగించకుండా పంటలు ఎండబెట్టారు. ఇప్పుడు ఏలేరు రిజర్వాయర్ కు పురుషోత్తపట్నం ద్వారా నీళ్లు ఇస్తున్నాం.

త్వరలో పురుషోత్తంపట్నం ఎత్తిపోతల ద్వారా అనకాపల్లికి నీరందిస్తాం. మరోవైపు పట్టిసీమ ద్వారా కృష్ణాకు గోదావరి నీళు తెచ్చి నాగార్జున సాగర్ కుడి కాల్వలో ఎత్తిపోస్తాం. వైకుంఠపురం ఎత్తిపోతల పూర్తి చేస్తే గోదావరి నీటిని నాగార్జున సాగర్ కుడి కాల్వకు 150 టీఎంసీలు మళ్లించవచ్చు. తద్వారా కృష్ణా నదిలో నీటి లభ్యత పెంచి సీమకు అందిస్తాం. నల్లమల గుండా బనకచర్లకు నీటిని తీసుకెళ్తే సీమలోని అన్ని రిజర్వాయర్లను నీటితో నింపొచ్చు.' అని సీఎం వివరించారు.

### జగన్ లాంటి వ్యక్తి పార్టీ నడపడం సమాజానికి చేటు

'పార్టీలోకి ఎవరొచ్చినా పదవులకు రాజీనామా చేసి రావాలి. ఎవర్నంటే వారిని కాకుండా పార్టీలోకి వచ్చేవారి వ్యక్తిత్వాలను, చరిత్రను పరిశీలించాకే పార్టీలోకి తీసుకుంటాం. జగన్ లాంటి వ్యక్తులు పార్టీలు నడపడం సమాజానికి నష్టం...జగన్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండకూడదు. ఇన్నేళ్ల నా రాజకీయ జీవితంలో జగన్ లాంటి విధ్వంసకారున్ని చూడలేదు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. లక్ష కోట్లు కాంట్రాక్టర్లకు బకాయిలు ఇవ్వాలి.

రాష్ట్రానికి కియా మోటార్స్ తెచ్చేందుకు కోసం సౌత్ కొరియా వెళ్లి ఆహ్వానించాం. వారు ఇక్కడ పెట్టుబడి పెట్ట డానికి, నమ్మకం కల్పించడానికి ఎన్నో వ్యయప్రయాసలు ఓర్చుకున్నాం. ప్రాజెక్టు పెట్టాలంటే నీరు అవసరమని కియా వారు అంటే 8 నెలల్లోనే గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లిచ్చి వారికి నమ్మకం కలిగిస్తే అప్పుడు పరిశ్రమ నెలకొల్పారు. కానీ గత ఐదేళ్ల పాటు అలాంటి కియా పరిశ్రమకు ఇవ్వాల్సిన రూ.17 వందల కోట్లు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టింది... ఇలా చేస్తే ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు వస్తారా.?

పంచాయతీ రాజ్ శాఖలో రూ.990 కోట్లు ఎక్కడికి డైవర్ట్ చేశారో తెలీదు. కానీ మేము వచ్చాక వాటిని విడుదల చేశాం.. మళ్లీ రూ.11 వందల కోట్లు విడుదల చేయబోతున్నాం. నిధుల కోసం కేంద్రం వద్దకు వెళ్తే గతంలో ఇచ్చిన నిధుల ఖర్చుకు సంబంధించి యూసీలు ఇవ్వలేదని ఎదరు లేఖలు పంపు తున్నారు. గత ప్రభుత్వం కారణంగా ఢిల్లీలో మన అధికారులు కూడా తలెత్తుకోలేని పరిస్థితి దాపురించింది.

వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. కేంద్రంలో మన అధికారులు లేకపోతే అది మనకు అవమానకరం. అలాంటి దారుణమైన పరిస్థితిని కల్పించారు. ఇప్పుడిప్పుడే మన ఏపీ బ్రాండ్ సెట్ అవుతోంది. జగన్ లాంటి వ్యక్తులు సమాజంలో లేకుండా ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. జగన్ కనీసం ఎమ్మెల్యేగా ఉండటానికి కూడా అర్హత లేని వ్యక్తి. రాజధానిలో జగన్ చేసిన కంపు అంతాఇంతా కాదు. దాన్ని శుభ్రం చేయడానికి అమరాతిలో రూ.35 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది...ఎక్కడ చూసినా విధ్వంసమే సృష్టించారు.' అని సీఎం ధ్వజమెత్తారు.

### ఆ నేతలను చూస్తుంటే జుగుప్స కలుగుతోంది

'వైసీపీలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్యారెక్టర్ల గురించి రోజుకొక అంశం బయటకు వస్తుంటే చూసి విస్తుపోతున్నా. నా ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి దారుణమైన పార్టీ, వ్యక్తులను చూడలేదు. ఇన్ని దుర్మార్గాలు బయటపడుతున్నా ఆ పార్టీని నడుపుతున్న వ్యక్తి మాట్లాడరా.?..బాధ్యత లేదా.? ఇవన్నీ చూస్తుంటే సిగ్గుగా అనిపించడం లేదా.? దోపిడీ కోసం తెచ్చిన మద్యం విధానాన్ని కూడా సమర్థించుకుంటున్నారు.

సొంత బ్రాండ్లు పెట్టుకునే హక్కు ఎవరిచ్చారు.? ఇలాంటి వారితో రాజకీయాలు చేయాల్సి వస్తోందని బాధగా ఉంది. కొందరు పోలీసులు కూడా ఎలా ప్రవర్తించారో చూశాం. నా ఇంటికి తాళ్లు కట్టారు...అసెంబ్లీలోకి రాకుండా అడ్డుకున్నారు. నాపై రాళ్లు వేయించి ప్రజాస్వామ్యం అన్నారు. గత ఐదేళ్లు పాత్రికేయులు కూడా ప్రశాంతంగా లేరు. వారి మొహాల్లో కూడా ఎక్కడో తెలియన బాధ, బయం కనిపించాయి. ఇప్పుడే వారి మొహాల్లో మళ్లీ ప్రశాంతత కనిపిస్తోంది' అని సీఎం అన్నారు.






విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి విశాఖపట్నం చేరుకున్నారు. మంత్రికి టీడీపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.






12

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 29, ఆగస్టు 2024

## 100 రోజుల్లో పుష్పరాజ్ రూల్ పుష్ప-2 కౌంట్‌డౌన్ స్టార్ట్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు అత్యంత ఆసక్తికిగా ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప-2' ది రూల్.. ఇక డిసెంబరు 6న థియేటర్స్‌లో ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్‌స్టార్ అయ్యింది. మరో 100 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ఇక రికార్డులు లెక్కపెట్టుకోవడమే.. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో.. ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2'లో అద్వితీయమైన నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీప్రసాద్ అందించిన అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. మీరు ఎంత ఎక్స్‌పెక్ట్ చేసిన అంతకు మించి తగ్గేదేలేలా పుష్ప-2 వుండబోతుందని హింట్ ఇస్తున్నారు మేకర్స్... ఇక డిసెంబరు 6న అందరూ డబుల్ మార్క్ చేసుకొని రెడీ వుండడి.



## నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానం

నందమూరి బాలకృష్ణ సినీ రంగప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హెూటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. తమిళ్ మలయాళం మరియు కన్నడ ఇండస్ట్రీ కి సంబంధించిన సెలబ్రిటీస్ హీరో శివ రాజ్‌కుమార్‌ని, హీరో విజయసేతుపతి గారిని, హీరో శివ కార్తికేయన్ గారిని, హీరో కిచ్చ సుదీప్ గారిని, హీరో దునియా విజయ్ గారిని, దర్శకులు పి. వాసు గారిని, యాక్టర్ నాజర్ గారిని, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్ గారిని, హీరోయిన్స్ సుహాసిని గారు, మీనా గారు, మాలా శ్రీ గారు, సుమలత గారిని, రవి కొత్తర్కర (ఎస్ ఐ ఎఫ్ సి సి మరియు ఎఫ్ ఎఫ్ ఐ ప్రెసిడెంట్), కర్ణాటక ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ సురేష్ మరియు సెక్రటరీ హరీష్ మరియు ఆఫీస్ బేరర్స్ ను కలిసి తెలుగు సినీ ఇండస్ట్రీ తరఫున ఆహ్వానించిన తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ సెక్రటరీ శ్రీ దామోదర్ ప్రసాద్ గారు మరియు సీనియర్ ప్రొడ్యూసర్ సి. కళ్యాణ్.

## 'అహెూ! విక్రమార్క' అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా... దర్శకుడు పేట త్రికోటి

బ్లాక్‌బస్టర్ 'మగధీర'తో సహా పలు దక్షిణ భారత చిత్రాలలో విభిన్న పాత్రలు, ఆకర్షణీయమైన నటనతో ఆకట్టుకున్న దేవ్ గిల్ ప్రస్తుతం 'అహెూ! విక్రమార్క' అంటూ హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. రాజమౌళి వద్ద కో డైరెక్టర్‌గా పని చేసిన పేట త్రికోటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. దేవ్ గిల్ ప్రొడక్షన్స్ మీద నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 30న విడుదల కానుంది.



ఈ క్రమంలో చిత్రదర్శకుడు త్రికోటి మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే.. నేను మగధీరకు కో డైరెక్టర్‌గా పని చేశాను. ఆ టైంలోనే దేవ్ గిల్‌తో పరిచయం ఏర్పడింది. ఆ టైంలో నేనే అతనికి డైలాగ్స్ ప్రాక్టీస్ చేయించేవాడ్ని. అప్పటి నుంచి మా మధ్య మంచి బంధం ఉంది. హీరోగా ఓ సినిమా చేయాలని దేవ్ గిల్ ఎప్పుడూ అంటూ ఉండేవాడు. కానీ నేను అంత సీరియస్‌గా తీసుకోలేదు. ఆర్ఆర్ఆర్ కోసం పని చేస్తున్న టైంలో దేవ్ గిల్ సినిమా ప్రపోజల్ తీసుకొచ్చాడు. పూణెలో ఓ ఆఫీస్ కూడా ఓపెన్ చేసేశాడు. దేవ్ గిల్‌కు విలన్ ఇమేజ్ ఉంది. అలాంటి ఇమేజ్ ఉన్న వ్యక్తిని హీరోగా తెరపైకి తీసుకు రావాలంటే ఎలాంటి జానర్ చేయాలని చాలా అనుకున్నాం.

ఫ్యామిలీ, ఎమోషన్ ఇలా ఏది చేసినా అంత కుదరదని అనుకున్నాం. చివరకు ఓ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రతో కథను నడిపిస్తే బాగుంటుందని ఈ కథను అనుకున్నాం. విజయేంద్ర ప్రసాద్ వద్ద పని చేసిన వర్మ ఈ కథను అద్భుతంగా రాశారు. దేవ్ గిల్ తన ఇన్ పుట్స్ కూడా ఇస్తుండేవాడు. ఇందులోని పోలీస్ ఆఫీసర్ ఆంధ్రా నుంచి పుణెకు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. అలా ఈ కథను అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. హిందీ, మరాఠీ, తెలుగు ఇలా అన్ని భాషల ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉంటుంది.

### క్లాస్.. మాస్.. డివోషనల్

## హ్యాపీ బర్త్ డే కింగ్



భక్తికైనా.. రక్తికైనా..క్లాస్ కైనా..మాస్ కైనా..అతనే బాస్. అన్నిరకాల పాత్రలను పోషించి ముప్పైఏడేండ్లుగా సినీ జైత్రయాత్రను నిరాటంకంగా కొనసాగిస్తున్న కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు స్పెషల్ ఇది.

అమ్మాయిల మనసుల్ని కొల్లగొట్టిన నవ మన్మథుడు నాగార్జున. చైన్ పట్టుకుంటే మాస్ హీరోలా శివమెత్తగలరు. అదే చేత్తో పువ్వు పట్టుకుంటే క్లాస్ హీరోగా ప్రేమను కురిపించగలరు. అన్నమయ్య గా భక్తి గీతాలు ఆలపించినా శిరిడిసాయిగా మైమరిపించినా.. అది నాగార్జునకు మాత్రమే సాధ్యం అనేలా చేసారు. 'విక్రమ్' టూ రాబోయే 'ధి ఘోస్ట్'. మరియు బ్రహ్మాస్త్ర వరకు హీరోగా 36 ఏళ్ల నట ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. 36 ఏళ్ల నట ప్రస్థానంలో ఎన్నో వైవిధ్య పాత్రలతో ప్రేక్షకులను అలరించిన అక్కినేని నాగార్జున మూడు పుష్కరాలుగా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. అటు గ్లామర్ బాయ్ గా వలపుల పంట పండిస్తూనే%ొ%.మాస్ చిత్రాల కథానాయకుడిగా మెప్పించారు.మాస్‌లో శివలాగే రెచ్చిపోయే గ్రీకు వీరుడు. క్లాస్‌లో అన్నమయ్యగా, శ్రీరామదాసుగా మెప్పించడం నాగార్జునకు మాత్రమే సాధ్యమే అయింది.

అక్కినేని నటవారసుడిగా సినీ రంగంలో ప్రవేశించి తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ ఏర్పరుచుకున్నాడు నాగార్జున. ఎంతటి ప్రయోగానికైనా వెరవని ధైర్యం అతన్ని యువసామ్రాట్ గా ప్రేక్షకులకు దగ్గర చేసింది. ప్రేమ కథా చిత్రాల్లో తండ్రి ఏఎన్నార్ ను మురిపించారు నాగార్జున. నాగార్జున 38 యేళ్ల క్రితం వి.మధుసూదన రావు దర్శకత్వంలో తెరకెక్కిన 'విక్రమ్' మూవీతో హీరోగా పరిచయయ్యారు. అంతేకాదు తాజాగా బంగార్రాజు' మూవీతో మరో సక్సెస్ అందుకున్నారు. నాగార్జున 1959 ఆగష్టు 29న చెన్నైలో జన్మించాడు. తండ్రి వారసత్వాన్ని తొలి చిత్రానికే పరిమితం చేసుకున్న ఈ వైవిధ్య హీరో %ొ%.విక్రమ్ సినిమాతో వెండితెరకు పరిచయం అయ్యారు. ఫస్ట్ మూవీతోనే హీరోగా సక్సెస్ అందుకున్నాడు. కెరీర్ మొదట్లో చాలా మంది నాగార్జున పర్సనాలిటీ హీరోగా పనికిరాదన్నారు. డైలాగ్ డెలవరీ బాగాలేదన్నారు. అయితే ఆ తర్వాతి రోజుల్లో నాగ్ వారి మాటలకు తన నటనతో సమాధానం చెప్పారు. ఇతనేం హీరో అన్నవారిచేతనే...హీరో అంటే ఇతనిలా ఉండాలి అనేలా స్టైల్ క్రియేట్ చేసుకున్నారు నాగార్జున. కెరీర్ తొలినాళ్లలో తండ్రి ఏఎన్నాఆర్‌లా నాగార్జున ట్రాజెడీ కింగ్‌గా పేరు గడించాడు. అలనాటి దేవదాసును గుర్తుకుతెచ్చేలా దాసరి డైరెక్షన్ లో వచ్చిన 'మజ్ను' నాగార్జునకు మంచిపేరే తీసుకొచ్చింది. ప్రేమ కథాంశంతో తెరకెక్కిన మజ్ను నాగ్ కెరీర్ కు బ్రేక్ ఇచ్చింది. నాగార్జునకు యువతలో మరీ ముఖ్యంగా అమ్మాయిల్లో క్రేజ్ తెచ్చిన మూవీ గీతాంజలి.



## ఏదైనా సాధించాలనుకునే ప్రతి ఒక్కరికీ "దీక్ష"

ఆర్.కె. ఫిలింస్, స్నిగ్ధ క్రియేషన్స్ బ్యానర్స్‌పై ప్రముఖ దర్శక, నిర్మాత, తెలంగాణ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తున్న చిత్రం 'దీక్ష'. పినిశెట్టి అశోక్ కుమార్, మదాడి కృష్ణారెడ్డి నిర్మాతలు. కిరణ్‌కుమార్, అలేఖ్యరెడ్డి జంటగా నటిస్తున్నారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో ఈ చిత్ర ప్రోగ్రెస్‌ను తెలిపారు దర్శక నిర్మాత ఆర్ కే గౌడ్. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కె.గౌడ్ మాట్లాడుతూ – మా 'దీక్ష'సినిమా షూటింగ్ పూర్తయింది. గ్రాఫిక్ వర్క్, ఇతర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. "దీక్ష" ఉంటే ఏదైనా సాధించగలం అనే పాయింట్‌తో మూవీని తెరకెక్కించాం. ఈ పాయింట్ ప్రతి ఒక్క ప్రేక్షకుడికీ కనెక్ట్ అవుతుంది. ఎందుకంటే మన లైఫ్ లో కూడా ఏదో ఒకటి సాధించాలనే తపనతోనే ఉంటాయి. ఈ మూవీలో హీరో కిరణ్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంటుంది. భీముడి గెటప్ లో ఆయన చెప్పిన నాన్ స్టాప్ డైలాగ్ హైలైట్ అవుతుంది. ఆయనకు హీరోగా మంచి పేరు తెచ్చే చిత్రమిది. మంచి మ్యూజిక్, పాటలతో మా మూవీ ఆకట్టుకుంటుంది. మా ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ గారు వెనకుండి మమ్మల్ని నడిపిస్తున్నారు. ఆయనకు థ్యాంక్స్ చెబుతున్నా.

'దీక్ష' సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన తర్వాత మహిళా కబడ్డీ సినిమాను లాంఛ్ చేస్తాం. త్వరలో జరగనున్న తెలంగాణ ఫిలింఛాంబర్ ఎన్నికల్లో సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతున్నా. అన్నారు.



## 'జిగేల్' ఫస్ట్ లుక్

త్రిగుణ, మేఘా చౌదరి లీడ్ రోల్స్‌లో రూపొందుతున్న యూత్‌ఫుల్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్ జిగేల్. మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డా.వై.జగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. త్రిగుణ కీ సెట్‌ని పట్టుకొని ఇంటెన్స్‌గా చూస్తున్న ఫస్ట్ లుక్ చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రంలో సాయాజీ షిండే, పోసాని, రఘు బాబు, పృథ్వీ ప్రముఖ పాత్రలలో నటిస్తున్నారు.

ప్రముఖ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్ కాగా ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు.

ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్‌లో సినిమాని విడుదల చేయబోతున్నట్లు నిర్మాతలు తెలిపారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 29, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 1,72,131

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో

